విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news



ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
31-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 210

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# ఉద్యకారులు లేకుంటే మనమంతా లేనట్లే

### సిఎం, మంత్రులు కూడా ఉండేవారా?

**వారికిచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి**

**మండలిలో విజయశాంతి సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి విజజప్తి చేశారు. సోమవారం శాసనమండలిలో ఎమ్మెల్సీ విజయ శాంతి

2లో



# ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !

**కోటి ఎకరాల భూ ఆక్రమణకు టెండర్**

**ముఖ్యమంత్రి, మంత్రుల భూ దందాకు సామాన్యుల బలి**

**వట్టినాగులపల్లిలో బాధితులకు కెటిఆర్ పరామర్శ**

**అండగా ఉంటామని హామీ**

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** సీఎం రేవంత్ రెడ్డి పలుకుబడిని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు.



## ఆహార కల్తీ నియంత్రణ

# సరికొత్త వ్యవస్థ

**ఈగల్, హైడ్రా తరహాలో ఏర్పాటు ఆలోచన**

**నిత్యావసరాలు అక్రమ నిల్వ చేస్తే కఠిన చర్యలు**

**సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ తగ్గింది**

**వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం**

**త్వరలోనే ప్రజలకు క్యాన్సర్ టెస్టుల నిర్వహణ**

**50 శాతం సీట్లు పెంపు వెనక పెద్ద కుట్ర**

**దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం చేసే ఎత్తుగడ**

**దీనికోసం బిజెపి లక్ష్మణ రాజీనామా చేయాలి**

**కెసిఆర్ వల్లనే తనకు మంచి పేరు వస్తోంది**

**మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** ఈగల్, హైడ్రా తరహాలో ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థను తీసుకొస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో చట్టాలను అధ్యయనం చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొందిస్తామన్నారు. మరోవైపు పంటకు ధర నిర్ణయించే అవకాశం రైతుకు లేకుండా పోయిందని, వారి అవసరాలను ఆసరాగా చేసుకొని దళారులు దోపిడీ చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. రైతుల హక్కులను కాపాడేందుకు కనీస మద్దతు ధర చట్టం తీసుకొచ్చినట్లు

2లో



# ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటాం

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన**

**వాషింగ్టన్, ప్రభాత సూర్య:** ఇరాన్‌కు అత్యంత కీలకమైన, ఆర్థిక జీవనాడి అయిన ఖర్గ్ ద్వీపాన్ని అమెరికా స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని అగ్రరాజ్య అధ్యక్షుడు

2,7లో



# బీహార్ శాసనమండలికి నితీశ్ కుమార్ రాజీనామా

**బిజెపి అధ్యక్షుడు నితిన్ నబీ కూడా రాజీనామా**

# ప్రైవేట్ బస్సుల తనిఖీలు ముమ్మరం

**976 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల తనిఖీ**

**నిబంధనలు ఉల్లంఘించిన 193 బస్సులపై కేసులు**

**ప్రయాణికుల భద్రత కోసమే అన్న మంత్రి రాంప్రసాద్**

7లో



2లో

# చర్చల ద్వారా సమస్యల పరిష్కారం

**ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారు**

**సమాంతర ప్రభుత్వాలు నడిడిపిన మావోయిస్టులు**

**నక్సల్స్‌పై హోంమంత్రి అమిత్ షా ప్రకటన**

న్యూఢిల్లీ: చర్చల ద్వారానే ఏ సమస్యకైనా పరిష్కారం సాధ్యమని.. తుపాకులతో కాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ప్రజలను చంపేవారు




## హైదరాబాద్,చెన్నైని మించి

# అమరావతి అభివృద్ధి

### యువత రాజకీయాల్లోకి రావాలి...టిడిపి అవకాశం ఇస్తుంది

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యం

సూళ్లూరుపేటలో టిడ్కో ఇళ్లను పంపిణీ ...రాష్ట్రవ్యాప్తంగా 2,50,893 మందికి సొంతిల్లు

ఇండ్ల పండగ జరుగుతోందన్న సిఎం చంద్రబాబు

గత వైసిపిది పనికిమాలిన ప్రభుత్వం అంటూ విమర్శలు

## జీవో 317ను వెంటనే

# రద్దు చేయాలి

**వన్‌టైం రిలీఫ్ కింద స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలి**

**గతంలో పిసిసి చీఫ్‌గా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**

**సిఎం రేవంత్ రెడ్డికి కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ**



**హైదరాబాద్, ప్రభాత సూర్య:** జీవో నం.317 బాధితులకు వన్‌టైం రిలీఫ్ కింద స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ రాశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 డిసెంబర్ 6న జారీ చేసిన జీవో నం.317 వల్ల వేలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు

2లో

# పెరంబూర్ నుంచి విజయ్ నామినేషన్

**భారీగా తరలివచ్చిన అభిమానులు**

**డిఎంకె పాలనలో ప్రజలకు రక్షణ లేదని విమర్శలు**

**404 కోట్ల స్థిరచరాస్థులు ఉన్నట్లు అఫిడవిట్ దాఖలు**



**చెన్నై, ప్రభాత సూర్య:** తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ పెరంబూర్ నియోజకవర్గం నుంచి పోటీకి సోమవారంనాడు నామినేషన్ వేశారు. తూర్పు తిరుచ్చి నుంచి కూడా ఆయన పోటీలో ఉన్నారు. పెరంబూర్‌లో నామినేషన్ వేసేందుకు వచ్చిన విజయ్‌ను చూసేందుకు పార్టీ

2లో

# జీవో 317ను వెంటనే రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. జీవో 317ను వెంటనే రద్దు చేసి ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ అంశంపై అప్పటి సీఎం కేసీఆర్ లేఖ రాసిన విషయాన్ని కవిత గుర్తు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ.. జీవో 317ను సమీక్షించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ విషయాన్ని కాంగ్రెస్ స్పష్టంగా పొందుపరిచినట్లు కవిత పేర్కొన్నారు. ప్రస్తుత మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు గతంలో ఈ బాధితులకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చిన విషయాన్ని కవిత లేఖలో గుర్తు చేశారు. జీవో 317 వల్ల ఉద్యోగులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే వన్ టైం రిలీఫ్ కింద ఉద్యోగులు, ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా స్వస్థలాలకు బదిలీ చేయాలని కోరారు. స్థానికతను గుర్తించే నిబంధనల్లో సమూల మార్పులు చేసి.. ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్‌లు ఇవ్వాలని కవిత లేఖలో పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో మీరు, ప్రస్తుత మీ మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు ప్రభుత్వ ఉద్యోగులను మానసిక క్షోభకు గురి చేస్తున్న జీవో నం.317 బాధితులకు న్యాయం చేస్తామని పలు సందర్భాల్లో హామీ ఇచ్చారని లేఖలో గుర్తు చేశారు. వెంటనే జీవో నం.317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు వన్ టైం రిలీఫ్ కింద వారి స్థానికత ఆధారంగా వారి స్వస్థలాలకు బదిలీ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అలాగే స్థానికతను గుర్తించే నిబంధనల్లోనూ సమూల మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత అప్పటికే వివిధ ఉమ్మడి జిల్లాల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రాతిపాదికన కొత్త జిల్లాల్లో పోస్టింగ్స్ ఇచ్చారు. సీనియారిటీకి ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో ఎనిమిదేళ్లు, అంతకన్నా తక్కువ సర్వీస్ ఉన్న ఉద్యోగులు, టీచర్లు ఆయా ఉమ్మడి జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన ఏదో ఒక జిల్లాకు అలాట్ అయ్యారు. ఇలా ఉద్యోగులను కొత్త జిల్లాల వారీగా సర్దుబాటు చేయడానికి జీవో నం.317 తీసుకు వచ్చారు. . 2021 డిసెంబర్ 6న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.317 ద్వారా వేలాది మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఆ జీవోను రద్దు చేసి ఉద్యోగులకు వారి సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడి హోదాలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మీరు లేఖ రాసిన విషయం గుర్తు ఉండి ఉంటుందని భావిస్తున్నాం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే జీవో నం.317ను సమీక్షించి బాధిత ఉద్యోగులకు న్యాయం చేస్తామని మీరు హామీ ఇచ్చారు. జీవో నం.317 బాధితుల సమస్యలకు పరిష్కారం కనుగొనేందుకు అప్పటి సీఎస్ శాంతి కుమారి ఆధ్వర్యంలో సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. కానీ ఇప్పటి వరకు ఆ సబ్ కమిటీ నివేదిక ఏమయ్యిందో అర్థం కాని పరిస్థితి. శాంతి కుమారి కమిటీ ఇచ్చిన నివేదిక బయట పెడితే తప్ప జీవో నం.317 బాధితులు ఎంతమంది అనే విషయంపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. సబ్ కమిటీ తన నివేదిక సమర్పించి ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వం దానిని బయట పెట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటో చెప్పాలని కవిత తెలిపారు.

# ఆహార కల్తీ నియంత్రణ సరికొత్త వ్యవస్థ

గుర్తు చేశారు. సోమవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువే. ప్రజలకు దొడ్డుబియ్యం ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని గ్రహించాం. 86 శాతం ప్రజలు సన్నబియ్యం పొందుతున్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డు ఇచ్చాం. రైతులకు లాభం చేకూర్చడమే కాదు.. పేదల ఆకలి తీరుస్తున్నాం. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గింది. వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం అని అన్నారు.పంట మార్పిడి విషయంలో రైతులపై ఒత్తిడి తీసుకురామని.. వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చే సన్న బియ్యం కోసం రూ.14,560 కోట్లు ఖర్చు పెడుతున్నామని, దాంట్లో కోతలు పెట్టమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పక్కదారి పట్టడం లేదని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యంతో అసెంబ్లీలో అందరికీ మంచి భోజనం పెట్టారన్నారు. పేదలందరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని.. తాము మాత్రం వరి వేస్తే బోనస్ ఇస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 50 శాతం సీట్లు పెంచితే.. దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని పునరుద్ఘాటించారు. దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం చెలాయిస్తుంది. దక్షిణాదిలో ఒక్క సీటు రాకున్నా కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేసుకోవచ్చు. రాష్ట్రాల సీట్ల మధ్య అంతరం.. పెంచిన తర్వాత కూడా అంతే ఉండాలి. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ పార్టీల సమస్య కాదు. 50శాతం సీట్ల పెంపుపై విస్తృతంగా చర్చ జరగాలన్నారు. పార్టీలకు అతీతంగా దక్షిణాదిలో కార్యాచరణ ఉండాలి. దేశంలో నియంత పాలన రాకూడదన్నదే నా ఉద్దేశం. దక్షిణాదికి బలం లేదని పెత్తనం చేస్తామంటే.. అది ఎంతకాలమో కొనసాగదు. జాతీయ పార్టీ అయినా, అన్యాయంపై మాట్లాడే స్వేచ్ఛ మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఏదేదో మాట్లాడుతున్నారని.. తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామని ఆయన అంటున్నారని మండిపడ్డారు. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనను 50 శాతం సీట్ల ప్రాతిపదికన చేస్తే దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ దీనిపై వితండవాదం చేస్తున్నారని ఆగ్రహించారు. 50 శాతం సీట్లు పెంచుతున్నామని చెప్పినా ఉత్తర భారతదేశానికి నేరుగా లాభం జరుగుతుందని ఆరోపించారు. యోజకవర్గాల పునర్విభజన జరిగితే సౌత్ ఇండియా అవసరం లేకుండా పోతుందని విమర్శించారు. ఇది పార్టీల సమస్య కాదని.. సౌత్ ఇండియా, ప్రజా సమస్యని చెప్పుకొచ్చారు. దక్షిణ భారత ప్రజల కోసం లక్ష్మణ్ రాజీనామా చేయాలని.. సౌత్, నార్త్ మధ్య అంతరం పెరగొద్దని హితవుపలికారు. తిరుగులేని పాలన వస్తే నియంతృత్వం వస్తుందని.. అది జరగటానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దేశంలో బ్రూటల్ మెజార్టీ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని.. బీజేపీ నాయకులు దీనిపై అవగాహన తెచ్చుకోవాలని హితవుపలికారు. బాగా పని చేస్తున్న సౌత్ ఇండియాను శిక్షించాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లేకపోతే తాను చేసిన మంచి పనులు ప్రజలకు తెలిసేవి కాదని చెప్పారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకొంటున్నారని అందరూ అంటున్నారని.. ఆయన్ను గృహ నిర్బంధం చేశారని తనకు అనుమానంగా ఉందన్నారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు తాను కేరళలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. తనకు, కేసీఆర్‌కు పోలిక లేదని.. ఎన్నికల వేళ తాము ఏం చెప్పామో అదే చేస్తున్నట్లు తేల్చి చెప్పారు. కేసీఆర్ చెప్పిన దానికి చేసిన దానికి సంబంధం లేదని.. ఆయన ఉండటం వల్లే తనకు పేరొచ్చిందని ఎద్దేవా చేశారు. అన్ని పథకాలు కలిపితేనే ప్రజాపాలన అని, రైతులకు అవగాహన కల్పించడంలో మీడియా కీలకపాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీడియా సామాజిక బాధ్యత తీసుకోవాలని సూచించారు. రూ.500ల గ్యాస్ విధానంలో ఎలాంటి మార్పులు లేవని గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్రం సెస్ పేరుతో వసూలు చేస్తున్న డబ్బులు రాష్ట్రానికి ఇవ్వడం లేదని.. 34 శాతం మాత్రమే తిరిగి ఇస్తున్నారని మండిపడ్డారు.

# చర్చల ద్వారా సమస్యల పరిష్కారం

దేశభక్తులు ఎలా అవుతారని ప్రశ్నించారు. నక్సలైట్లు తమ సిద్ధాంతాన్ని కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నారు' అని అమిత్ షా తెలిపారు. నక్సలైట్లకు ఆదర్శం భారతీయులెవరూ కాదు.. వారికి మావో ఆదర్శమని అమిత్ షా పేర్కొన్నారు.పార్లమెంట్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడితే ప్రజాస్వామ్యం అంటారు కానీ హింసను ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. కాంబోడియా, పెరూ, కొలంబియాలో భయంకర రక్తపాతం జరిగిందని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి మావోయిస్టు సిద్ధాంతాలు, విధానాలు తీవ్ర ఆటంకం అన్నారు. మావోయిస్టుల రక్తపాత సిద్ధాంతాన్ని ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు. బస్తర్‌లో నక్సల్స్ అనేక ఏళ్లపాటు సమాంతర ప్రభుత్వం నడిపారు. ఆయుధాలు వీడాలని బస్తర్ వెళ్లి పలుసార్లు కోరాం' అని అన్నారు. నక్సలిజం నశించాలని గిరిజనులు కూడా కోరుకుంటున్నారని అమిత్ షా స్పష్టం చేశారు. 'నక్సలిజంపై పోరులో ప్రజలు కూడా మాకు అండగా నిలిచారు. వేల మంది సైనిక బలగాలు, పోలీసులను నక్సల్స్ చంపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం. ఇప్పుడు ప్రతి ఒక్కరూ అభివృద్ధినే కోరుకుంటున్నారు.. హింస కాదు. బస్తర్ యువకులను కలిశా.. వాళ్లందరూ నక్సలిజాన్ని వ్యతిరేకించారు. ప్రస్తుత సమాజంలో నక్సలిజానికి తావు లేదు. ఎన్డిఎ పాలనలో మారుమూల ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరుగుతోంది. నక్సలైట్ల ఎజెండాలో అభివృద్ధి అన్నది లేదు. నక్సలైట్లు తమ ఉనికి కోసమే పోరాడుతున్నారు. నక్సలైట్లు.. భగత్‌సింగ్, బిర్సాముండా కారు. వాళ్లతో నక్సలైట్లను పోల్చకూడదు. 'రోడ్లు, విద్యుత్ వంటి సదుపాయాలు లేకుండా గిరిజన ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయి. నక్సల్స్.. చిన్న పిల్లలకు తుపాకులు, ఆయుధ సామాగ్రి ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల యువత జీవితాలను నక్సల్స్ నాశనం చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో నిరక్షరాస్యత ఎక్కువగా ఉంది. విద్య, వైద్య, మౌలిక వసతులను కూడా నక్సల్స్ ధ్వంసం చేస్తున్నారు. మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం.. రాజ్యాంగాన్ని స్వీకరించాం. ఆయుధాలు చేపట్టి ప్రజల ప్రాణాలు తీయాలని ఏ సిద్ధాంతాలు చెప్పాయి? ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదని నక్సల్స్ గ్రహించాలి. స్కూళ్లు, బ్యాంకులు, ఆస్పత్రులు తగలబెట్టేవారి వల్ల అభివృద్ధి ఎలా సాధ్యం? ఆయుధాలు చేతుల్లోకి తీసుకోవడం ఏ సమస్యకూ పరిష్కారం కాదు.

# బీహార్ శాసనమండలికి నితీశ్ కుమార్ రాజీనామా

**బిజెపి అధ్యక్షుడు నితిన్ నబీ కూడా రాజీనామా**

పాట్నా,: బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శాసనమండలికి సోమవారం రాజీనామా చేశారు. మార్చి 16వ తేదీన ఆయన రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక అనంతరం రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా నితీష్ కుమార్ శాసనమండలికి రాజీనామా చేశారు. రాజ్యసభకు ఎన్నికైన 14 రోజుల్లో నితీష్ శాసనసభ సభ్యత్వాన్ని వదులుకున్నారు. అలాగే బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ కూడా బీహార్ శాసనమండలికి రాజీనామా చేశారు. ఆయన కూడా మార్చి 16న రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన కూడా శాసనమండలికి రాజీనామా చేశారు. కాగా, 2005లో ఎన్‌డిఎ కూటమి తరపున నితీష్‌కుమార్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. ఇక బిజెపికి మద్దతుగా, ఆ తర్వాత ఆ పార్టీని వ్యతిరేకిస్తూ మహాగట్బంధన్ వైపు మద్దుతుగా నిలిచి తన సిఎం పదవిని కాపాడుకున్నారు. 2013, 2017, 2022, 2024లో పార్టీలు మారుతూ సిఎంగా కొనసాగారు. 2025లో అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రికార్డు స్థాయిలో విజయం సాధించి పదవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు.

# హైదరాబాద్,చెన్నైని మించి అమరావతి అభివృద్ధి

తిరుపతి,మార్చి30(ఆర్ఎన్ఎ): రాజధాని అమరావతిని హైదరాబాద్, చెన్నై కంటే గొప్పగా తయారు చేసే బాధ్యత మేము తీసుకుంటాం అని సిఎం చంద్రబాబు అన్నారు. యువతకు ఇదే ఆహ్వానం. టీడీపీలోకి వస్తే అవకాశాలు కల్పిస్తాం అన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలన్నారు. వైసీపీలాంటి పనికిమాలిన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ప్రజలకు కోపం రావడం వల్లే వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట వేదికగా 2.50 లక్షల ఇళ్లను లబ్దిదారులకు సీఎం నారా చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారు. 2,50,893 పేద కుటుంబాలకు ఇళ్లను పంపిణీ చేసి వారితో గృహ ప్రవేశం చేయించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇంత భారీ మొత్తంలో గృహ ప్రవేశాలు చేయించడం ఇది రెండోసారి. మొదటి విడత కింద 12 నవంబర్ 2025న 3,00,192 ఇళ్లను పంపిణీ చేసింది. తాజాగా నేడు 1,00,875 టిడ్కో ఇళ్లతోపాటు మరో 1,50,018 ఇళ్లను మొత్తం 2,50,893 గృహాలను పేదలకు సీఎం చంద్రబాబు సర్కార్ అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..'మార్చి నెలలో మొన్ననే ఉగాది, నిన్న రంజాన్ జరుపుకున్నాం. ఇవాళ 2,50,893 మందికి ఇళ్ల పండుగ జరుపు కుంటున్నాం. ఇది ఒక చరిత్ర. మీ అందరిలో ఆనందం చూస్తుంటే, నా జన్మ ధన్యమైందని అనిపిస్తోందని అన్నారు. భవిష్యత్తులో మీకన్నీ శుభాలే జరగాలని, అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా. ఒకప్పుడు గుడిసెల్లో ఉండేవారం. ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఇవ్వాలని, పక్కా ఇళ్ల నిర్మాణాలకి యుగపురుషుడు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలనేది టీడీపీ సిద్ధాంతం. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. గత వైసిపి ప్రభుత్వంలో వ్యవస్థలని అస్తవ్యస్తం చేశారు. అన్నింటినీ సరిచేస్తున్నాం. ధనికవర్గాలు ఉండే మాదిరిగా టిడ్కో ఇళ్లని నిర్మించిన ఘనత టీడీపీదే. మంచి ఇళ్లు కడితే పాడు చేశారు. పేదల పొట్ట కొట్టారు. ఈ ఏడాది చివరికి పది లక్షల ఇళ్లు ప్రజలకి అందివ్వడమే లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వం ప్రజావేదిక విధ్వంసంతో మొదలెట్టి రాష్ట్రం మొత్తాన్ని విధ్వంసం చేసింది.

# పెరంబూర్ నుంచి విజయ్ నామినేషన్

కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున అక్కడకు వచ్చారు. నామినేషన్ అనంతరం పెరంబూర్‌లో ఓపెన్ టాప్ వాహనంలో ప్రచారం సాగించారు. డీఎంకే ఒక దుష్టశక్తి అని మరోసారి విజయ్ విమర్శించారు. డీఎంకే హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మాదకద్రవ్యాల బెడద ఉందని ఉన్నారు. ఈ దుస్థితికి దుష్టశక్తి డీఎంకే, స్టాలిన్ కారణమని విమర్శించారు. తమిళనాడును తాము కాపాడతామని, సాఫీగా తన జీవితం సాగుతున్నప్పటికీ ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజాసేవతో వారి రుణం తీర్చుకుంటున్నానని చెప్పారు.ప్రజలకు తాను అబద్ధాలు చెప్పనని, వంచనకు పాల్పడనని విజయ్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మత్తుపదార్థాల వాడకాలతో హింసాత్మక దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. డీఎంకే దుష్టశక్తి పాలనలో భద్రత ఉందా? మీ పిల్లలు క్షేమంగా ఉండగలరా? మీరు ప్రశాంతంగా బతకగలరా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని లిక్కర్ కార్పొరేషన్ టీఏఎస్ఎంఏసీలో రూ.1,000 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. డీఎంకే ప్రభుత్వంలో భద్రత కానీ, ఉపాధి కానీ లేదని, టీవీకే 'విజిల్' గట్టిగా ఊది డీఎంకేను ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇకపోతే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి పోటీ చేస్తున్న టీవీకే అధినేత విజయ్ జోసెఫ్ తన ఆస్తుల వివరాలను వెల్లడించారు. పెరంబూర్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ఆస్తుల వివరాలను అఫిడవిట్‌లో పొందుపరిచారు. మొత్తం రూ.404.58 కోట్ల విలువైన చరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. బ్యాంకు డిపాజిట్లు, స్థిరాస్తులు, వాహనాలు వంటి ఇతర వివరాలనూ పొందుపరిచారు. నగదు రూపంలో తన వద్ద రూ.2 లక్షలు, భార్య సంగీత వద్ద రూ.1 లక్ష ఉన్నట్లు విజయ్ తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. వివిధ బ్యాంకుల్లో సేవింగ్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో రూ.213 కోట్లు ఉన్నట్లు తెలిపారు. తన వద్ద బీఎండబ్ల్యూ 530, బీఎండబ్ల్యూ ఐ7, టయోటా లెక్సస్ 350, టయోటా వెల్గ÷ర్ వంటి ఖరీదైన కార్లు ఉన్నట్లు పేర్కొన్నారు. మారుతీ సుజుకీ స్విఫ్ట్, టీవీఎస్ ఎక్స్‌ఎల్ సూపర్ కూడా ఉన్నట్లు విజయ్ పేర్కొనడం గమనార్హం. వాహనాల మొత్తం విలువ రూ.14.35 కోట్లుగా పేర్కొన్నారు. తన వద్ద 883 గ్రాముల బంగారం విలువ ఉందని, దాని విలువ సుమారు రూ.1.20 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. రూ.15 లక్షల విలువైన వెండి వస్తువులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇవి కాకుండా రూ.198 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నట్లు విజయ్ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇందులో కొన్ని సొంతంగా కొనుగోలు చేసినవి కాగా.. మరికొన్ని వారసత్వంగా సంక్రమించినవి ఉన్నాయి. భార్య సంగీత పేరు మీద రూ.15 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. తనకు అప్పులు ఏవీ లేవని తెలిపారు. స్వయం ఉపాధి, వడ్డీ, ఆస్తుల నుంచి వచ్చే అ÷-దదె ఆదాయాలను తన ప్రధాన ఆదాయ వనరులుగా పేర్కొన్నారు. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !

భూమి బౌండరీలను మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలో వేల ఎకరాలు కబ్జా చేస్తున్నారని తెలిపారు. అధికారులను అడ్డుపెట్టుకుని అరాచకపర్వం చేపడుతున్నారని మండిపడ్డారు. కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారని అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో కేటీఆర్ సహా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పర్యటించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ కబ్జా బాధితులను పరామర్శించారు. భూ కబ్జాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాడుతుందని బాధితులకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వట్టనాగులపల్లిలో సతీశ్ షా కుటుంబం 60 ఏళ్లుగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రూ.1400 కోట్ల విలువ చేసే భూమిపై పొంగులేటి కన్ను పడిందని పేర్కొన్నారు. స్థలం ఇచ్చే ఉద్దేశం లేదని షా కుటుంబం తెలిపిందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో మీ ల్యాండ్ పోయిందని బెదిరింపులకు గురి చేశారని చెప్పారు. ఓ అక్రమార్కున్ని అడ్డం పెట్టుకుని 27 ఎకరాల భూమిని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జేసీబీలతో వచ్చి గోశాలను కూల్చేశారని.. కాంపౌండ్ వాల్ కూలగొట్టారని అన్నారు. సతీశ్ షాను ఇక్కడే సజీవంగా పాతిపెడతామని బెదిరించారని తెలిపారు. అజీబుల్లా ఖాన్ అనే సిన్సియర్ అధికారి వీరికి రక్షణ కల్పించారని పేర్కొన్నారు. తెల్లారే ఆ నిజాయితీ పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేశారని చెప్పారు. దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నామని వట్టినాగులపల్లి బాధితుడు సతీశ్ షా తెలిపారు. 1968 నుంచి భూములను సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. పొంగులేటి హర్ష రెడ్డి వచ్చి రోడ్డుకు స్థలం ఇవ్వాలని అడిగాడని చెప్పారు. అందుకు నిరాకరించడంతో కొన్ని రోజుల తర్వాత శ్రీనివాస్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా మా భూమి సర్వే చేయించాడని అన్నారు. సర్వే నోటీసులను హైకోర్టు కూడా కొట్టివేసిందని పేర్కొన్నారు. మా మనుషులపై దాడులు చేసి గూండాలు బెదిరించారని తెలిపారు. హైకోర్టుకు వెళ్తే పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని ఆదేశించిందని తెలిపారు.దీపావళి పండుగ తర్వాత నుంచి చాలా ఆందోళనగా ఉన్నామని వట్టినాగులపల్లి బాధితురాలు పల్లవి షా తెలిపారు. మా భూమి ఇవ్వాలని పొంగులేటి మనుషులు కోరినా నిరాకరించామని పేర్కొన్నారు. మేం 50 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం.. మాకు వేరే జాగా వద్దని అన్నామని చెప్పారు. అక్కడిస్తాం.. ఇక్కడిస్తామని మమ్మల్ని ఎంతో మభ్యపెట్టారని తెలిపారు. కిలోమీటర్ ఉన్న కాంపౌండ్ వాల్‌ను రాత్రికి రాత్రే కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశామని తెలిపారు. అదే రోజు రాత్రి 70 మంది గూండాలు వచ్చి మా గార్డులను బంధించారని వాపోయారు. మొబైల్స్ గుంజుకున్నారు.. తెల్లవారుజాము వరకు నిర్బంధించారని తెలిపారు. ఇక్కడి నుంచి వెళ్లకపోతే నరికిపారేస్తామని బెదిరించారని అన్నారు. మాకు అండగా ఉన్న పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయించారని తెలిపారు. మాకు అనుకూలంగా హైకోర్టు ఆదేశాలు ఉన్నా కూడా విధ్వంసానికి పాల్పడ్డారని తెలిపారు.

# ఉద్యకారులు లేకుంటే మనమంతా లేనట్లే

మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిపోయినా.. ఇంకా ఉద్యమకారులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలు సైతం అమలు కాలేదన్నారు. ఉద్యమంలో ప్రాణాలర్పించిన వారి కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని మాట ఇచ్చామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఎమ్మెల్సీ విజయశాంతి గుర్తుచేశారు. ఆయా కుటుంబాలకు నెలకు రూ.25 వేల అమరవీరుల గౌరవ పెన్షన్ ఇస్తామని హామీ సైతం ఇచ్చామని ప్రభుత్వానికి వివరించారు. ఉద్యమకారులకు మనం తొలి ప్రాధాన్యం ఇస్తామని భరోసా కూడా ఇచ్చామని ఎమ్మెల్సీ విజయశాంతి తెలిపారు. ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఉద్యమకారులు తమను ప్రశ్నిస్తున్నారని శాసనమండలి వేదికగా ఎమ్మెల్సీ విజయశాంతి వివరించారు. ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తి వేసి జూన్ 2వ తేదీ నాటికి వారికి తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇస్తామని హామీ ఇచ్చామని.. అది కూడా ఇంకా నెరవేరలేదని విజయశాంతి చెప్పారు. ఉద్యమకారులు లేకపోతే సీఎంలు, మంత్రులు ఉండేవారా? అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా వెంటనే ప్రకటించాలని అఖిలపక్ష కమిటీ డిమాండ్......



**ఆలేరు మార్చి 30 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఆర్యవైశ్య భవనంలో సోమవారం రోజున అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో కన్వీనర్ పసుపునూరి వీరేశం మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియపరచడానికి చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కానీ స్థానిక పోలీస్ కమిటీ సభ్యులను ముందస్తు అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. ఈ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఎన్ని అరెస్టులు చేసినా భయపడేది లేదని ,వెనకకుపోయేది లేదని, ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధించేవరకు ఉద్యమాలను కొనసాగిస్తామని తెలిపారు. అలాగే గత రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య మేము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగిందని, ఇదే క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాగే కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రచార సభలో కూడా త్వరలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం జరిగిందని అన్నారు.కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నది ఇంతవరకు ఆలేరు రెవిన్యూ డివిజన్ సంబంధించిన అధికార ప్రకటన రాలేదని అన్నారు. కావున ఆలేరు ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరిని, కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా మన ఎమ్మెల్యే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆలేరు రెవెన్యూ డివిజన్ సంబంధించిన అధికార ప్రకటన విడుదల చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు చెక్క వెంకటేష్ ,మొరిగాడి చంద్ర శేఖర్, బడుగు జాంగిర్, పుట్ట మల్లేష్ గౌడ్ ,కెమిడి ఉప్పలయ్య , కామిటికారి అశోక్, జూకంటి పౌల్ ,నమిలే అంజిబాబు, యెలుగల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరి ఇప్పించాలి

**తుర్కపల్లి, మార్చి 30 ప్రభాతసూర్య:** పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఇప్పించాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ధోనికెన రేణుక వెంకటేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామారావు మాట్లాడుతూ గ్రామంలో 130 పశువులకు టీకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. గేదలు, ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకల శ్రీను, వార్డు సభ్యులు, ఎల్ ఎస్ ఏ శేఖర్ వెటర్నరీ అసిస్టెంట్లు రాఘవేంద్ర ,శంషొద్దీన్ బైఫ్ పెండెం ప్రవీణ్ ,గోపాలమిత్రలు హర్ష, మహేష్ ,బాలేష్, రైతులు పాల్గొన్నారు

## అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు గా శికిలం కుమారస్వామి,ప్రధాన కార్యదర్శి గా యెలగందుల సిద్దులు ఎన్నిక ....





**ఆలేరు మార్చి 30 ప్రభాత సూర్య:** ఏప్రిల్ 10,11 న హైదరాబాద్ లో జరిగే అరుణోదయ రాష్ట్ర రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండీ. మార్చి 29 న ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ లో జరిగిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా 7 వ మహాసభలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులు గా శికిలం కుమారస్వామి,ప్రధాన కార్యదర్శి గా యెలగందుల సిద్దులు,కార్యవర్గ సభ్యులు పద్మ సుదర్శన్,ఇక్కిరి సహదేవ్,మామిడాల బాల మల్లేష్,మాలోత్ మోతీలాల్,మారుజోడు సిద్దేశ్వర్,ఆర్ .ఉదయ్, కో - ఆప్షన్ మొత్తం 9 మందితో నూతన కార్యవర్గం ఏర్పడిందని నూతన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన శికిలం కుమారస్వామి, యెలగందుల సిద్దులు తెలిపారు. ఏప్రిల్ 10,11 తేదీలలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర 7 వ మహాసభలు హైదరాబాద్ లో జరగనున్నాయని,ఈ మహాసభలలో రాష్ట్రం మొత్తం నుండి అరుణోదయ కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొంటారని ముందు రోజు కళాకారుల ప్రదర్శన ఉంటుందని,ప్రజా కళా రంగంలో,సాంస్కృతిక రంగంలో అనుభవమున్న మేదావులు,కళా రంగ ప్రముఖులు ఈ మహాసభలలో పాల్గొంటారని తెలిపారు. బీ జే పీ అనుసరిస్తున్న మతతత్వ మనువాద ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించుటకు వివిధ కళారూపాల ద్వారా ప్రజలను మతతత్వానికి వ్యతిరేకంగా చైతన్య పరచాలని అన్నారు.

## ఆర్టిజన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా




**నల్గొండ ప్రభాత సూర్య:** తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తేదీ 8. 4 .2026 రోజు నుండి జరిగే సమ్మెలో భాగంగా రెండవసారి ఈ రోజున నల్గొండ డివిజన్ ఆఫీస్ లో ముందు జరిగిన ధర్నా కార్యక్రమానికి అన్ని యూనియన్ల మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా టీవీ ఏఈ జేఏసీ చైర్మన్, కన్వీనర్లు జిట్టబోయిన లింగస్వామి యాదవ్, మద్ది శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 26 3 2026 రోజున తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విద్యుత్ విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు విజయవంతం చేశారు అదేవిధంగా ఈరోజు 30.3 .2020 రోజు న తల పెట్టిన ధర్నా కార్యక్రమానికి మొన్నటి కంటే రెట్టింపుగా అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ఆర్టిజన్ కార్మికులు మరియు ఆర్టిజన్ గాని కార్మికులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ రూల్స్ తీసుకొచ్చి ఆర్టిజన్లకు వర్తింపజేయడం చాలా దారుణం తెలిపారు వెంటనే స్టాండింగ్ రూల్స్ తీసివేసి ఏపీ సబ్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు మద్దతు తెలిపిన అన్ని సంఘాల నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు కానీ కార్మికులను కూడా ఆర్టిజన్గా గుర్తించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈరోజు జరిగిన ధర్నా కార్యక్రమానికి మద్దతు తెలపడానికి విచ్చేసిన 327 యూనియన్ ఎస్ పి డి సి ఎల్ నల్గొండ డివిజన్ కార్యదర్శి పాండన్న గారికి మరియు ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ చిట్యాల రాజు గారికీ ఆర్టిజన్ కార్మికుల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీవీ జెఎసి ఉమ్మడి నల్లగొండ జిల్లా చైర్మన్ చిట్టబోయిన లింగస్వామి యాదవ్, మద్ది శ్రీనివాస్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, రమేష్, విశ్వం, సహదేవ్, వేణుగోపాల్ రెడ్డి ,బిక్షమయ్య, విజయ్, రాజు యాదగిరి ,ఉమాదేవి, శైలజ, లింగారెడ్డి , సైదులు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి వృత్తిదారులకు కుల భవనం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలి...



**ఆలేరు మార్చి 30 ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలోని కుమ్మరి వృత్తిదారుల కోసం కుల భవనం నిర్మాణానికి ప్రభుత్వం తక్షణమే స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ, కుమ్మరి సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ నేతృత్వంలో సభ్యులు తహసీల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, ఇప్పటివరకు కుమ్మరి కులానికి ప్రభుత్వం ద్వారా ఎలాంటి కుల భవనం లేదా స్థలం కేటాయించకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.కుమ్మరి కులాన్ని మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలో ఉన్న ఖాళీ ప్రభుత్వ భూమిని తక్షణమే గుర్తించి, కుమ్మరి వృత్తిదారుల కోసం కుల భవనం నిర్మాణానికి తగిన స్థలాన్ని కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ భవనం ద్వారా వృత్తిదారులకు శిక్షణ కార్యక్రమాలు, వృద్ధులకు సమావేశ స్థలం, యువతకు అవగాహన మరియు ఉపాధి కార్యక్రమాలు నిర్వహించడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్,మండల ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ, కొరుటూరి బాలరాజు,కొరుటూరి నరసింహులు, కొరుటూరి సతీష్, శారాజీపేట గ్రామశాఖ అధ్యక్షులు శనిగరం రవీందర్, మంతపురి గ్రామ శాఖ అధ్యక్షులు కోరుటూరి సిద్ధులు, తేరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ బకాయిలు చెల్లించని కంపెనీ జప్తు



మున్సిపల్ కమిషనర్ జీ వెంకట్రాంరెడ్డి



**చౌటుప్పల్, మార్చి 30, ప్రభాత సూర్య :** పట్టణ అభివృద్ధి పనులకు ఆస్తి పన్నులే ప్రధాన వనరులని, పన్నులు చెల్లించని పక్షంలో ఎంతటి సంస్థల పైన నైనా కఠిన చర్యలు తప్పవని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని డిస్కవరీ లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను మున్సిపల్ అధికారులు శనివారం జప్తు చేశారు.2024-25 అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా, పెండింగ్‌లో ఉన్న భారీ బకాయిల వసూలు కోసం మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ కఠిన చర్యలు చేపట్టారు.మున్సిపల్ కమిషనర్ తెలిపిన వివరాల ప్రకారం..సదరు కంపెనీ గత రెండు సంవత్సరాలుగా ?6,42,740 ఆస్తి పన్ను బకాయి పడింది. గతంలోనే ఈ కంపెనీ యాజమాన్యానికి పలుమార్లు రెడ్ నోటీసులు, షోకాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించకపోవడంతో చట్టపరమైన జప్తు చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని వివరించారు. సోమవారం ఆర్థిక సంవత్సరం చివరి దినం కావడంతో, మొండి బకాయిల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.ఈ జప్తు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, వార్డు ఆఫీసర్ సలీం, బిల్ కలెక్టర్ అంజయ్య,మున్సిపల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధి పనులకు ఆస్తి పన్నులే ప్రధాన వనరులని, పన్నులు చెల్లించని పక్షంలో ఎంతటి సంస్థలపైనైనా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## నల్గొండలో నేచర్ సిటీ వెంచర్ ప్రారంభం - ఎండి మహమ్మద్ బలిక్ అహ్మద్




**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణ కేంద్రం డీవీకే రోడ్ ఎం దుప్పలపల్లి రోడ్డులో గల ఆదివారం ఎండి బలిక్ అహ్మద్ ప్రారంభించి మాట్లాడారు. విలాసవంతమైన జీవనానికి సరికొత్త నిర్వచనం ఇవ్వనున్న ఎఫ్ఎమ్ గ్రూప్, వశిష్ట గ్రూప్ నల్గొండ, మార్చి 29, 2026 -- రియల్ ఎస్టేట్ రంగంలో తమ శ్రేష్ఠమైన వారసత్వాన్ని కొనసాగిస్తూ, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ బలీఖ్ అహ్మద్ నేతృత్వంలోని ఎఫ్ఎమ్ గ్రూప్, వశిష్ట గ్రూప్‌తో కలిసి తమ సరికొత్త ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్ అయిన 'నేచర్ సిటీ'ని అధికారికంగా ప్రారంభించినట్లు గర్వంగా ప్రకటిస్తోంది. మాస్టర్-ప్లాన్‌తో నిర్మించిన ఈ ప్రాజెక్ట్, పర్యావరణహితమైన ప్రశాంతత మరియు ఆధునిక విలాసాల సమ్మేళనాన్ని అందిస్తూ, ఈ ప్రాంతానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. నిర్వాహకులు తెలిపారు.

## అక్రమ అరెస్టులు ఖండించిన ఉద్యమకారులు



**మునుగోడు, మార్చి 30(ప్రభాత సూర్య):** తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ జేఏసీ తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి తరలకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారులు పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సర్పంచులను అక్రమంగా అరెస్టు చేసిన పెగడపల్లి పోలీసులు



పెగడపల్లి మార్చ్ 30 ( ప్రభాత సూర్య) పెండింగ్ బిల్లులను చెల్లించాలని రాష్ట సర్పంచుల సంఘం పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన పెగడపల్లి మండలం సర్పంచులు మాజీ సర్పంచుల ను మార్గమధ్యలో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు గత ప్రభుత్వం ప్రభుత్వం ఉన్నప్పుడు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు ప్రస్తుత ప్రభుత్వం చెల్లించడం లేదని పెండింగ్ బిల్లులు రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటుందని ఇప్పటికైనా బిల్లులు చెల్లించాలని రాష్ట సర్పంచుల సంఘం కోరుతుంది బిల్లులు చెల్లించనిచో రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని పెగడపల్లి సర్పంచులు మాజీ సర్పంచులు అన్నారు



## నాణ్యమైన సరుకులు అందించాలి: సీఐ యాలాద్రి

**ఆలేరు, మార్చి 30 (ప్రభాత సూర్య):** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో సోమవారం స్థానిక గెస్ట్ హౌస్ పక్కన శ్రీ సిద్ధి వినాయక కిరాణా షాపును ఆలేరు సీఐ యాలాద్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ యాలాద్రి మాట్లాడుతూ, కస్టమర్లకు ఎల్లప్పుడూ నాణ్యమైన సరుకులు అందించడం వ్యాపారుల ప్రధాన బాధ్యత అని సూచించారు. వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధి వినాయక షాపు యజమాని ఘనగాని సంపత్ కుమార్ గౌడ్, సప్న, ఏఎస్ఐ ఆంజనేయులు, చెక్కిళ్ళ రవీందర్, శ్రీనివాస్ రావు, ప్రదీప్, అభిషేక్, శ్రీదర్, రాజు, హనుమంతు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిరుమర్తి గ్రామంలో వాడి వేడిగా అత్యవసర గ్రామసభ

### 33 ఫీట్ల సీసీ రోడ్డు నిర్మించుట కొరకు





**ప్రభాత సూర్య మాడుగుల పల్లి మార్చి 30 ప్రతినిధి:** మాడుగుల పల్లి మండలం చిరుమర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ కూరెల్ల నాగమణి వెంకట చారి ఆధ్వర్యంలో అత్యవసర గ్రామసభ నిర్వహించి గ్రామంలో ఉన్న అతిపెద్ద సమస్య సిసి రోడ్ల విస్తీరణ ఇరువైపులా మురుగు కాలువ సమస్య పరిష్కరించుట కొరకు గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామసభ నిర్వహించారు మాడుగుల పల్లి నుండి మామిడాల ఎక్స్ రోడ్డు వరకు నిర్మిస్తున్న రోడ్డు ఊర్లలో సిసి రోడ్ నిర్మాణం వెడల్పు చేయాలని గ్రామంలో ఉన్నటువంటి (సి సి రోడ్డు 33 సీట్లు) రోడ్డు తీయాలని రోడ్డుకు ఇరువైపులా మురుగు కాలువలు తీయాలని గ్రామస్తులు అందరూ రోడ్డు వెడల్పుకు సరిపడా భూమిని ఇస్తామని గ్రామస్తులు తెలిపారు. అట్టి నిర్ణయం పై సమీక్ష చేసి గ్రామపంచాయతీ తీర్మానం ఇవ్వడం జరిగింది. దీనికి ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్వామి సర్పంచ్ కూరెళ్ళ నాగమణి వెంకటాచారి ఉప సర్పంచ్ నా తల కరుణాకర్ రెడ్డి వార్డు మెంబర్లు ఎల్లమ్మ తాళ్లపల్లి సత్యనారాయణ నాగోల్ పాషా మాజీ సర్పంచ్ నాంపల్లి శ్రీశైలం మాజీ వార్డ్ మెంబర్ వద్ది రామకృష్ణ ఆకిటి రాజశేఖర్ కొండ దాస్ గంటపంగా ప్రవీణ్ ఇట్టి ముంతాజ్ కార్యక్రమానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అందరూ సమానమే..

## పౌర హక్కుల దినోత్సవ స్ఫూర్తి!..

**ఆలేరు మార్చి 30 ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలోని పటేల్ గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఎస్సీ కాలనీలో సోమవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం గ్రామ సర్పంచ్ గ్యార కుమారస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాసిల్దార్ ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనాన్ని పూర్తిగా నిషేధించారని తెలిపారు. ప్రజలంతా సామరస్యంగా కలిసిమెలిసి ఉండాలన్నారు. హక్కులకు భంగం కలిగించొద్దని అన్నారు. కుల ,మత, వర్ణ, భేదం విమక్ష అంటరానితనం రూపుమాపాలని అన్నారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి నిర్వహించడం ద్వారా సమాజంలో సమానత్వ భావన బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యంజనేయ ప్రసాద్, ఆర్ ఐ పూర్ణచంద్రరావు, ఏపీవో నిర్మల కుమారి, హెచ్ డబ్ల్యు ఓ ఆనంద్, ఐ. సి. డి. ఎస్. అంగన్వాడీ టీచర్లు ,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .



# ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అక్రమ అరెస్టు

**గట్టుపల్ ప్రభాతసూర్య మార్చి. 30:** రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన గట్టుప్పల మండల కేంద్రంలో ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అక్రమ అరెస్టులకు నిర్బంధాలకు వ్యతిరేకంగా రోడ్డుపై కూర్చొని రాస్తారోకో. నిరసన కార్యక్రమం తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిఐటియు గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి సుధాకర్ హాజరై మాట్లాడుతూ ఆనాటి బ్రిటిష్ కాలం నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఏ విధంగా దొరల భూస్వాముల దౌర్జన్యం ఎట్లా సాగిందో మళ్లీ ఇప్పుడు అదే తరహాలో దొరల భూస్వాముల దౌర్జన్యం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ కొనసాగిస్తుంది ఆనాడు రైతులు కార్మికులు ఆనాటి దొరలను ఎట్ల తరిమి తరిమి వేసిరో అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా తరిమికొట్టడం ఖాయమని ఆయన అన్నారు అట్లాగే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆశాలకు ఫిక్స్ వేతనం 18000 వేలు. అమలు చేస్తామని వారి ఎన్నికల. మేనిఫెస్టోలో ప్రకటించారు అప్పటి వారి మాట ప్రకారంగానే అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాన్ని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అడుగుదామని సమస్యలు పరిష్కరించుకుందామని 28 మార్చి హైదరాబాదుకు తరలి వెళ్లిన ఆశ వర్కర్లను సిఐటియు నాయకులను అరెస్టు చేయడం నిర్బంధించటం ఎందుకని ఆయన అన్నారు గత 20 ..25 సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశలకు ఫిక్స్ వేతనం 18000 వేలు ఎందుకు అమలు చేయలేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అట్లాగే ఉద్యోగ భద్రత. పెండింగ్ వేతనాలు లెప్రసీ సర్వే పెండింగ్ బిల్లులు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం. కల్పించాలని. మార్చి 28న జరిగిన ఆశా వర్కర్ చలో హైదరాబాద్ సందర్భంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆశలను సిఐటియు నాయకులను అక్రమంగా నిర్బంధించి స్టేషన్లలో ఉంచినందుకు ఈరోజు మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తున్నాం వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ధర్నాకు వెళ్లి సమస్య పరిష్కారం చేసుకుందామని వెళ్లిన ఆశలను మహిళలు అని కూడా చూడకుండా ఇబ్బందులకు గురిచేసిన పోలీసులను. విధుల నుండి తొలగించాలి అట్లాగే రాష్ట్ర ప్రభుత్వానికి మహిళా లోకం తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు ఇందిరమ్మ రాజ్యం ఎక్కడ పోయింది ప్రజాపాలన ఎక్కడ దాచుకుంది ప్రజలకు కార్మికులకు చెప్పాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశాల సమస్యలు పరిష్కరించకపోతే వర్షాకాలంలో నిరవధిక సమ్మెలోకి వెళ్లడానికి కార్మిక లోకం సిద్ధం కావాలి .రాష్ట్ర ప్రభుత్వానికి దడ పుట్టించాలి. అట్లాగే కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్స్ పార్లమెంట్లో బిల్లును ప్రవేశపెట్టి ఏప్రిల్ ఒకటవ తారీఖు నుండి అమలు చేస్తామని ప్రకటించింది కార్మికులంతా ఏప్రిల్ ఒకటో తారీకును బ్లాక్ డే గా నిరసన తెలియజేయాలి కార్మిక లోకం అందరూ పాల్గొనాలి



ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు కర్నాటి లక్ష్మి భీమ గాని రాణి భవాని వై అన్నపూర్ణ స్వప్న తదితరులు పాల్గొన్నారు

# గ్యాస్, పెట్రోల్ పై ఎలాంటి ఆందోళన అవసరం లేదు

### అసత్య ప్రచారాలను నమ్మొద్దు -- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి హెచ్చరిక

**ఆలేరు, మార్చి 30 (ప్రభాత సూర్య):** రాష్ట్రంలో గ్యాస్, పెట్రోల్ వంటి ఇంధనాల కొరత ఉందని వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యమని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంధన నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలకు అవసరమైనంత సరఫరా నిరంతరం కొనసాగుతోందని తెలిపారు. ఎక్కడా సరఫరాలో అంతరాయం లేదని, ప్రజలకు ఇబ్బందులు కలిగే పరిస్థితి లేదని వివరించారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా గ్యాస్, పెట్రోల్ కొరతపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇలాంటి అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మకూడదని ఆయనసూచించారు. భయాందోళనలకు లోనై అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవడం వల్లే సమస్యలు ఉత్పన్నమవుతాయని పేర్కొన్నారు. బ్లాక్ మార్కెటింగ్ ద్వారా ఇంధనాన్ని అధిక ధరలకు విక్రయించే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజలు శాంతంగా ఉండాలని, అవసరమైనంత మాత్రమే గ్యాస్, పెట్రోల్ కొనుగోలు చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సరఫరాపై పూర్తి విశ్వాసం ఉంచాలని జనగాం ఉపేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# గోపినగర్‌లో ఉత్సాహంగా జిల్లా స్థాయి కుస్తీ పోటీలు...

### రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు 18 మంది ఎంపిక...

**చందా నగర్ ప్రభాత సూర్య :** రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ నేతృత్వంలో జిల్లా స్థాయి అండర్ 20 పురుషులు, మహిళల కుస్తీ పోటీలు ఘనంగా జరిగాయి. తుల్జాభవాని వ్యాయామశాల ఆధ్వర్యంలో గోపినగర్ ప్రధాన కూడలిలో సోమవారం జరిగిన ఈ పోటీలలో జిల్లాలోని వివిధ వ్యాయామశాలల నుంచి దాదాపు 100 మంది క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఫ్రీ స్టైల్ వివిధ కేజీల విభాగంలో అభినయ్, శ్రీధర్, భరత్ బాబు, నాగేందర్, ఉమేష్, పియూష్ సింగ్, అభిషేక్, జయ కిషన్ యాదవ్, సోమనాథ్ రెడ్డి, మహిళలు అపూర్వ, లక్ష్మి, శ్రీనిధి, రోమన్ గ్రీక్ స్టైల్ విభాగంలో వివిధ కేజీల పోటీల్లో శివకుమార్, ప్రణవ్ కుమార్, సాంబా ధనుంజయ్, సందీప్ చరణ్, సంపత్ కుమార్, దీప్ సింగ్, రవి కిరణ్, అభిరామ్ రెడ్డిలు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. వీరందరూ ఏప్రిల్ 2వ తేదీ కామారెడ్డి లో జరగనున్న స్థాయి రెజ్లింగ్ పోటీలకు అర్హత సాధించారు. విజేతలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిసిసి ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, బిఆర్ఎస్ శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, మాజి కౌన్సిలర్ దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, మూల వెంకటేష్ గౌడ్, దుర్గం వీరేశం గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి, కాటా నరసింహ గౌడ్, కొమరగౌని వెంకటేష్ గౌడ్, పుట్ట వినయ కుమార్ గౌడ్, బెజగం కేశవులు, లీలానంద్ గౌడ్, గోపాల్ యాదవ్, కలివేముల వీరేశం గౌడ్, పుట్ట శ్రీకాంత్ గౌడ్, గఫూర్, పవన్ గౌడ్, నర్సింహా తదితరులు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. కుస్తీ అంటే భారతీయ ప్రాచీన మల్ల యుద్ధమని, ఒలంపిక్స్ లోను ప్రాధాన్యతను సంతరించుకున్నదని అన్నారు. అలాంటి కుస్తీ వైపు యువత అడుగు లు వేయడం



అభినందనీయమని అన్నారు. లింగంపల్లిలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించిన తుల్జా భవాని వ్యాయామశాల నిర్వాహకులు లచ్చుమొల్ల పాండు గౌడ్, వారి కుమారులు అరవింద్ గౌడ్, మోహన్ గౌడ్, రోషన్ గౌడ్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కే.యాదయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.పాండు, ఉపాధ్యక్షులు హీరలాల్, కార్యదర్శి భగవాన్ సింగ్, కుస్తీ ప్రముఖులు రాజు, శ్రీధర్, రాజ్ కుమార్, సుధాకర్, రమ్య, శ్రీనివాస్, విశ్వంభర్ సింగ్, నవీన్, ప్రకాష్ సింగ్ బస్తీవాసులు సంఖ్యలో పాల్గొన్నారు.

## 7 ధాబా ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 30 వ వార్డు కొప్పుల భద్రయ్య నగర్ నందు షేక్ జహీద్ ఆధ్వర్యంలో నూతనంగా 7 దాబా ఫ్యామిలీ రెస్టారెంట్ ని మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిధి గా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రెస్టారెంట్ నిర్వాహకులు షేక్ జహీద్ కి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డిని సెలవుతో ఘనంగా సత్కరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఖమ్మం భవాని హాస్పిటల్ వైద్యులు రవికుమార్ గౌడ్ అడ్వకేట్ సంపత్ గ్రానైట్ వ్యాపారి వీరు పంది రాజు గౌడ్ పలు విభాగాలలో రిబ్బన్ కట్ చేశారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనిత విశిష్ట అతిథిగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ తమ్మినేని నవీన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ కొట్టం రంజిత్ రెడ్డి శిరీష రెడ్డి రంజిత్ కుమార్ మున్సిపల్ కౌన్సిలర్లు నవీన్ బుర్ర మహేష్ దివ్య మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# భట్రాజులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించబోము

- తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు
- రాజకీయ,సామాజిక రంగాల్లో అభివృద్ధి చెందాలి
- ఘనంగా అభినందోత్సవ సన్మాన సభ
- రాష్ట్ర,జిల్లా,కవులు,మేధావుల,జర్నలిస్టులకు ఘన సన్మానం





**కుత్బుల్లాపూర్, మార్చి 30 (ప్రభాత సూర్య):** రాష్ట్రంలో అత్యధికంగా విద్యావంతులు,పండిత విద్వాంసులైన భట్రాజు కులస్తులపై ఇకపై ఎంతటి వారైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించబోమని తమ సత్తాను చూపిస్తామని సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం రాష్ట్ర కమిటీ మూడు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా నగరంలోని ఇంజాపూర్‌లోని రాష్ట్ర సంఘ భవనంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు అధ్యక్షతన,ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచంద్రర్ రాజు పర్యవేక్షణలో రాష్ట్ర ప్రతినిధులు,మహిళా,యువజన విభాగం,పలు జిల్లాలో నుండి హాజరైన కుల పెద్దలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.జరిగిన ఈ సభలో భట్రాజు సంఘ అభివృద్ధికి రాష్ట్ర కమిటీ గత మూడు సంవత్సరాలుగా విశేషంగా కృషి చేసిందని రాష్ట్ర ప్రతినిధులు ఉపన్యసించారు..ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు మాట్లాడుతూ భట్టు దీవన బ్రహ్మ దీవెన అని తమ ఆశీర్వాదం తీసుకున్న ఎంతో మంది రాజకీయంగా, సామాజికంగా,సేవా రంగాలలో ఉన్నతులుగా ఎదిగారని పేర్కొన్నారు.సమాజంలో అది ప్రతి ఒక్కరికి తెలుసునని గుర్తుచేశారు.అయినా కూడా తమ కులస్తులను ఏదో విధంగా రాజకీయ నాయకులు నోటికొచ్చినట్టు వాగడం వారి అవివేకాన్ని బహిర్గతం చేస్తుందన్నారు.కష్టాన్ని నమ్ముకుని భట్రాజులు దినదినాభివృద్ధి చెందుతూ సమాజం గర్వించే స్థాయికి ఎదుగుతున్నారని,ఇదే పంథా కొనసాగించాలని పిలుపునిచ్చారు.సమాజ,సమస్యల పరిష్కారంతో పాటు,విద్యావంతులను ప్రోత్సహిస్తూ అనేక రంగాల్లో చేయూత అందిస్తున్నామని చెప్పారు .రాష్ట్రం లోని భట్రాజు కులస్తులందరం సంఘటితంగా ఉంటూ ఐక్యతను చాటుదామని సభాముఖంగా ముక్తకంఠంతో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సంఘ అభివృద్ధికి కృషి చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుల తోపాటు,పలు జిల్లాల సభ్యులను ,కవులను, విద్యావంతులను,సామాజిక సేవకులను, పలువురు జర్నలిస్టులను రాష్ట్ర కమిటీ ప్రతినిధుల బృందం శాలువా వేసి మెమెంటో లతో బహుకరిస్తూ శుభాభినందనలు తెలిపారు.భవిష్యత్తులో భట్రాజులు ఆర్థికంగా,రాజకీయంగా ముందుకు ఎదగాలని సంఘ నేతలు ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మాట్లాడుతూ రాబోయే తరాలకు మన భట్రాజుల విశిష్టతలను తెలియచేయాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు తమ కుటుంబా ల్లో పిల్లలకు ఇప్పటినుంచే మన పనితనం,ప్రాముఖ్యతను వివరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.భట్రాజు కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయాలంటే ఇకపై ఏ రాజకీయ నాయకుల కైనా గుండెల్లో దడ పుట్టాలన్నారు.రాష్ట్ర కార్యవర్గం మూడు సంవత్సరాల పదవీకాలం పూర్తయినందున ,త్వరలోనే రాష్ట్ర కమిటీకి ఎన్నికలు నిర్వ హించడంతో పాటు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కూరపాటి భూపతి రాజు,గౌరవ సలహాదారుడు చక్రహరి రామరాజు,సహా అధ్యక్షులు పోతుమంచు ప్రకాశ్ రాజు,అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతా రామరాజు,కేశపెద్ది నరసింహరాజు,కూరపాటి రంగరాజు,తోకచించు పుల్లం రాజు,కార్యనిర్వాహక కార్యదర్శి బ్రహ్మాండభేరి గోపరాజు,ఉపాధ్యక్షులు సరస్వతి రామరాజు,వెంకట రమణరాజు,చక్రాల రేవతినంద్ భట్,కోశాధికారి సరికొండ రామరాజు,కవి పండితులు జయ వీర్ రాజు,రామేశ్వర్ రాజు,గోవర్ధన్ రాజు,యువజన అధ్యక్ష కార్యదర్శులు బహటం వెంకటేశ్వర్ రాజు,ప్రతీకంఠం భరద్వాజ్ రాజు,మహిళా అధ్యక్ష కార్యదర్శులు ప్రతికంఠం హేమలత,ప్రతికంఠం సావిత్రి,రుద్రాణి,గీత,అరుణ శ్రీ,పద్మజ,సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ జిల్లా సంఘ సభ్యుల పనితీరు భేష్..**

రాష్ట్ర సంఘం ఏ పిలుపు నిచ్చిన జిల్లా అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు నేతృత్వంలో ఐక్యతతో పరిష్కరించుకుంటూ ఆదర్శంగా నిలవడం పట్ల రాష్ట్ర సంఘ ప్రతినిధులు ప్రత్యేకంగా వారి పనితీరు భేష్ అని ప్రశంసించారు.ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లోలబట్టు కృష్ణంరాజు,కార్యనిర్వహక కార్యదర్శి కూరపాటి శ్రీ రామరాజు (రాజు శ్రీ రామ్),ప్రచార కార్యదర్శి సరస్వతి నరేందర్ రాజు,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు తంగేళ్ల రాధాకృష్ణ భట్,సరికొండ పాపరాజు తోపాటు జిల్లా,నియోజకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పై ఆంక్షలు విధించడాన్ని వ్యతిరేకిస్తున్నాం

**బీఆర్ఎస్.కన్వీనర్.ఈడంకైలాసం**



గట్టుపల్ ప్రభాత సూర్య మార్చి30:సోషల్ మీడియా పై ఆంక్షలు విధించడాన్ని వ్యతిరేకిస్తున్నాం, వెంటనే ప్రభుత్వం ఆ బిల్లును వెనక్కి తీసుకోవాలి . ఇడం కైలాసం బిఆర్ఎస్ నాయకులుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లకే బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ పై నెగ్గలేక తాము చేస్తున్న పొరపాట్లను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో బిఆర్ఎస్ సోషల్ మీడియా ఎండ కడుతున్న సందర్భంలో పరువు పోతుందని తట్టుకోలేక ఈరోజు సోషల్ మీడియా పై అంశాలు విధించడానికి పూర్తిగా ఖండిస్తున్నామని బి ఆర్ ఎస్ గట్టుప్పల మండల కన్వీనర్ ఇడం కైలాసం అన్నారు. పరిపాలన చేతకాక మీడియా చేతులు కట్టేస్తే అంతకంతకు ఎక్కువ కష్టపడి పని చేస్తామని ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. మీ పాలలో కూలగొట్టుడు కబ్జాలు చేసుడు తప్ప అభివృద్ధిపై దృష్టి లేదన్నారు. సాధ్యం కాదని తెలిసి 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయలేక ప్రజల్లోకి వెళ్లలేక ప్రతిపక్షాలకు సమాధానమివ్వలేక రెచ్చగొట్టడు బూతు మాటలు మాట్లాడడం చేస్తున్నారని ఇది అసహనానికి గుర్తని తెలియజేశారు. ఇకనైనా కెసిఆర్ చెప్పినట్టు చిన్న వయసులో అవకాశం వచ్చింది మంచి పరిపాలన అందించి తెలంగాణని ముందుకు తీసుకుపోవాలని పేర్కొన్నారు సోషల్ మీడియాపై ఆంక్షలు విధించే బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం

**నల్గొండ ప్రభాత సూర్య** నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల సమస్యలను జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ స్వయంగా విని స్పందించారు. ప్రజలకు న్యాయం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మొత్తం 45 మంది బాధితులు తమ వ్యక్తిగత, కుటుంబ, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు, ఇతర సామాజిక సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సమర్పించారు. ప్రతి ఫిర్యాదును జిల్లా ఎస్పి శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులకు తక్షణ విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పి పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులకు ఆయన సూచించారు.

# సమస్య పరిష్కరించమంటే నిర్బంధాలు ప్రజాస్వామ్యానికి విఘాతం

**మిర్యాలగూడలో ఆశా వర్కర్స్ నిరసన ర్యాలీ**

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గౌతంరెడ్డి, సహాయ కార్యదర్శి లిరవినాయక్**



**మిర్యాలగూడ మార్చి 31:-( ప్రభాత సూర్య):** ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా వారిపై అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మిర్యాలగూడలో ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం అన్యాయమన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, కనీస వేతనం చెల్లించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఆశా వర్కర్లపై, మిగతా కార్మిక సంఘాలపై జరుగుతున్న అక్రమ అరెస్టులను తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆశా వర్కర్లు, కార్మిక సంఘాల నాయకులు, సిఐటీయు జిల్లా నాయకులు భైరం దయానంద్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు మహేశ్వరీ, సరిత, విద్యా , శాంతి,హుసేనమ్మ, గౌస్య, పద్మ, కుమారి, ఇందిరా, ఆచాలి పాల్గొన్నారు.



## టీఎస్ మీసా క్యాలెండర్ ఆవిష్కరణ

**నల్గొండ ప్రభాత సూర్యుడు:** జిల్లా కలెక్టర్ కార్యాలయం, నల్లగొండలో ఈ రోజు టీఎస్ మీసా క్యాలెండర్‌ను బి.చంద్రశేఖర్, ఐ.ఏ.ఎస్. జిల్లా కలెక్టర్ నల్లగొండ ద్వారా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో శ్రీ జె.శ్రీనివాస్, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీ వై. అశోక్ రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పూ.అ.భా. శ్రీమతి శ్రీదేవి, రాజస్వ మండలాధికారి, చండూర్ మరియు శ్రీ వై. శేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఇట్టి కార్యక్రమంలో టీఎస్ మీసా జిల్లా గౌరవ అధ్యక్షులు డా. ఏ.ఏ. ఖాన్, జిల్లా అధ్యక్షులు శ్రీ మహ్మద్ మోయిజ్, సయ్యద్ అలీ, జనరల్ సెక్రటరీ శ్రీ మహ్మద్ మహమూద్, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ సయ్యద్ అన్వరుద్దీన్, శ్రీ యం. డి. అతీక్ అహ్మద్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ, వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎస్.కె. అఫ్జల్ బాబా, అబ్దుల్ హఫీజ్, శ్రీ ఎం.ఏ. గఫార్, శ్రీ ఎం.డి. నజీర్ అలీ, శ్రీ ఎం.డి. అన్వర్ పాషా, యం.డి. ఖాసీం , యండి . బషీర్, యస్.కె. హనీఫ్, యం.డి. శాకీర్ అలీ, పర్వీన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## వెల్లోడి మహిళా సమాజ్ భవనాన్ని ఆక్రమణ పై కలెక్టర్కు వినతి



**నల్గొండ ప్రభాత సూర్య :** సోమవారం ప్రజావాణిలో భాగంగా వెల్లుడి మహిళా సమాజ్ భవన లేడీస్ క్లబ్ కార్యవర్గం ఉపాధ్యక్షులు చంద్రావతి, కార్యదర్శి శారద, కోశాధికారి రాధా లు కలెక్టర్కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. గత 60 సంవత్సరాల నుండి వెలోడి మహిళ సమాజ్ భవనం నుంచి ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టామని మహిళలకు స్వయం ఉపాధి ద్వారా కుట్టు మిషన్లు, నేర్పించడం, వివిధ కార్యక్రమాలు చేపట్టామని గత కొన్ని రోజుల నుండి ఈ యొక్క భవనం శిథిలావస్థకు చేరడం కార్యక్రమాలు చేపట్టలేకపోయామని తెలిపారు. ఇంతలో ఈ యొక్క భవనాన్ని మున్సిపల్ వారు ఆక్రమణ చేసుకొని పేరు మార్పిడి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మంత్రి వెంకట్ రెడ్డి కి వినతి పత్రం అందజేశామని చేశారు. వారు కూడా ఈ యొక్క భవన నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా సిఫారస్ పంపుతానని తెలియజేశారు మున్సిపల్ వారు పునరాలోచించి కబోర్డ్ తొలగించాలని లేనియెడల మహిళలు పెద్ద సంఖ్యలో ధర్నా నిర్వహిస్తామని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సింగం లక్ష్మి, ఇంద్ర, పుష్ప, సరళ, విజయలక్ష్మి డానియల్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినీలకు మెను అమలు చేయని ఆర్సిఓ, ప్రిన్సిపాల్ పై బిసి గురుకులాల అధికారులు చర్యలు తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్

**మిర్యాలగూడ, మార్చి 30:-( ప్రభాత సూర్య):** ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లోని దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాల ముందు ధర్నా చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాల లో విద్యార్థినీలు అర్థాకలితో అలమటిస్తున్న గురుకులాల ఉన్నత స్థాయి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం విద్యార్థినీలకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదన్నారు. ప్రభుత్వం అందించే మెను అమలు చేయమని అడిగిన విద్యార్థిని లను ఇష్టానుసారంగా తిడుతూ ఇబ్బందులు పెట్టడం చాలా దురదృష్టకర సంఘటనన్నారు.ఆలస్యంగా వెలుగు లోకి వచ్చిన విషయం దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినీలకు సరిపడా భోజనం పెట్టడం లేదు రెండోసారి అన్నానికి వెళ్ళిన అమ్మాయిల ను అడ్డగోలుగా తిడుతు మీరు ఎక్కువ అన్నం, ఎక్కువ కూరలు తింటున్నారు. ఇప్పటికే బడ్జెట్ చాలా లాస్ లో వుంది గత 20రోజుల నుంచి ఎలాంటి గుడ్డు, పండు, స్నాక్స్, చికెన్, మటన్ పిల్లలకు పెట్టలేదు అందరు అన్నం తిన్న తరువాత మిగిలిన అన్నం తిన్న విద్యార్థులను 8వ తరగతి, 9వ తరగతి విద్యార్థులను రాత్రి 8గంటలకు మోకాళ్ళపై నిలబెట్టిన డ్యూటీ టీచర్ ను , ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ స్పందించాలని పేద, మధ్యతరగతి విద్యార్థులకు కడుపునిండా భోజనం అందించే విధంగా చూడాలన్నారు. దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాలపై ఒక ప్రత్యేక విచారణ కమిటీతో విచారణ జరిపించి ఇప్పటివరకు పేద మధ్యతరగతి బిసి బాలికల విద్యార్థినీల రక్తాన్ని తాగిన ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలి లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మూడవత్ జగన్నాయక్, కుర్ర సైదానాయక్, ప్రసన్న, సూర్య, బన్ని, సుబాని, అరవింద్ పాల్గొన్నారు.





# సమయపాలన పాటించని మీ సేవ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

### బీజేపీ వేములపల్లి నాయకులు

**మిర్యాలగూడ , మార్చి 31:-( ప్రభాత సూర్య):** సమయపాలన పాటించని మీసేవ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు సోమవారం వేములపల్లి తహసీల్దార్ హేమలతకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు పెదమం భరత్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మండల కేంద్రంలోని రెండు మీ సేవ కేంద్రాలు ఏవి కూడా ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ఎప్పుడు చూసినా మూసి వేసి ఉంటున్నాయని, ఏ రోజు కూడా సమయపాలన పాటించడం లేదని వారికి ఇష్టం వచ్చిన సమయం అందుబాటులో ఉంటున్నారని మండలంలోని మారుమూల గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు మీసేవ కేంద్రాలు అందుబాటులో లేకపోవడంతో వేసవి తాపంతో చేసేది మీ లేక తిరిగి వెళ్ళిపోతున్నారని స్థానిక మీసేవ కేంద్రాలతో ప్రజలకు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని సమయపాలన పాటించని మీసేవ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి యువ నాయకులు పేరం, గోపి సతీష్ శివ ఉన్నారు.

# యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ 4న మిర్యాలగూడలో శాంతి ర్యాలీ



**మిర్యాలగూడ మార్చి 30:- (ప్రభాత సూర్య):** అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్ పై చేస్తున్న అధర్మ యుద్ధాన్ని ఖండిస్తూ ఏప్రిల్ 4న మిర్యాలగూడలో ప్రజాస్వామిక వాదుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రజా సంఘాల నాయకులు బీసం రామయ్య, సత్యనారాయణరావు, మాలోతు దశరధనాయక్, ఖాజా హమీదుద్దీన్ లు తెలిపారు. ఈ యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభంతో ప్రజలు ఇబ్బందులు పడటంతో కాకుండా దేశ పౌరులపై తీవ్ర ఆర్థిక భారం మోపన ఉన్నదని ఈ యుద్ధాన్ని నివారించడానికి ప్రజలు స్వచ్ఛందంగా ఈ శాంతి ర్యాలీలో పాల్గొనాలని అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ర్యాలీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా పాల్పడుతున్న అధర్మయుద్ధంతో లక్షలాదిమంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని అనేక ఇబ్బందులు గురవుతున్నారని చెప్పారు. యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభంతోపాటు, ప్రాణ నష్టం, చమురు నిల్వల కొరత ఏర్పడుతుందని చెప్పారు. అమెరికా పాల్పడుతున్న అధర్మ యుద్ధాన్ని వెంటనే నివారించాలని, ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని ప్రపంచ శాంతి నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సామాజిక వాదులు నారాయణరెడ్డి, కస్తూరి ప్రభాకర్, ఎంఎ.ఖాదర్, అమిర్ షరీఫ్,బాలస్వామి, కిరణ్మయి, చేగొండి మురళి యాదవ్ మహేష్, ఎండి.జానీ, ఎండి.ఖాజాలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### నేలపట్ల బాలుర వసతిగృహం ఆకస్మిక తనిఖీ...

### మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రాంరెడ్డి

**చౌటుప్పల్,మార్చి 30, ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం, నేలపట్లలోని ఎస్సీ హాస్టల్ ను ఒక్కరోజు నిద్రలో భాగంగా సోమవారం మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 'హాస్టల్ నిద్ర' కార్యక్రమంలో సోమవారం నేలపట్ల లోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి హాస్టల్ అంతటా కలియతిరిగి విద్యార్థుల సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి, వారి భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారికి దిశానిర్దేశం చేశారు. చదువు వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. హాస్టల్ వార్డెన్ కె. సుధాకర్ కు పరిసరాల పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా డైనింగ్ హాల్, బాత్‌రూమ్‌లు మరియు వసతి గృహ ఆవరణను నిరంతరం శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.పర్యవేక్షణలో భాగంగా త్రాగునీటి సౌకర్యం,స్టోర్ రూమ్, రికార్డ్ రూమ్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేసిన కమిషనర్ అక్కడి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ పర్యవేక్షణలు కొనసాగుతాయని కమిషనర్ తెలిపారు.



# కాసాల గ్రామంలో కన్నుల పండుగ గా బీరప్ప జాతర



ఘనంగా బీరప్ప కామ రతి కల్యాణం





**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి 30:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలో బీరప్ప జాతర ఉత్సవాలు కన్నుల పండుగ గా సాగుతుంది. ఉత్సవాల్లో భాగంగా సోమవారం బీరప్ప కామ రతి కల్యాణ వేడుక కన్నుల పండుగ గా జరిగింది.స్వామి అమ్మవార్ల కల్యాణం వైభవోపేతంగా నిర్వహించారు.కల్యాణాన్ని చూడటానికి గ్రామప్రజలు, యువకులు,పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నా రు.పూజలు,హోమాలు,మంగళ వాయిద్యాలమధ్య స్వామి వార్ల కల్యాణ ఘట్టం కొనసాగింది.అనంతరం గొర్ల మంద పై సరుగు చల్లుట నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.సరుగు అనే కార్యక్రమం గొర్ల కారులకు ఓ ప్రత్యేక ఆచారమని అన్నారు. సరుగు అంటే పసుపు,కుంకుమ,బియ్యం కలిపిన పవిత్రమైన మిశ్రమమని వారు తెలిపారు. ఈ పవిత్రమైన మిశ్రమాన్ని గొర్ల మంద పై చల్లుతారని ఈ మిశ్రమం చల్లితే గోర్లకు ఎలాంటి రోగాలు రావని పశు వులపెరుగుదల ,చెడు శక్తుల నివారణకోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ ఆచారం వెనుక గొర్ల పట్ల గొర్ల కాపరుల ప్రేమ భక్తిని చూపిస్తుందని వారు తెలిపారు.గావు పట్టడం అనేది బీరప్ప జాతర లో ఒక ముఖ్యమైన ఘట్టంగా పరిగణిస్తారని,ఇది దేవుని కి ఒక మేకను గాని ,గొర్రెను గాని బలి ఇచ్చే తంతు అని అన్నారు.భక్తుల కోరికలు నెరవేర్చడం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ జాతర గ్రామీణ ప్రాంతానికి ప్రతీకగా నిలుస్తుందని వారు తెలిపారు. ఈ జాతరలో గొర్ల కాపరుల జీవన విధానం స్పష్టంగా కనిపిస్తుం దని,వారి సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా నిలుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్ద గొల్ల బక్క నాగయ్యా,చల్వోజి,మద్దూరి దుర్గయ్య,బక్క రవి,బక్క నారాయణ, ఖానా పురం మల్లేశం,పన్యాలా రాములు,అజ్జమరి దుర్గయ్య,బక్క శ్రీ శైలం,బక్క మహేష్,మద్దూరి మల్లి కర్జున్, అజ్జమరి బీరప్ప, కురుమ కుల సంఘం పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యునికి ఘన సన్మానం



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం అసోసియేషన్ హాల్ నందు నూతనంగా ఎన్నికైన స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు మందడపు శ్రీనివాసరావు కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి రాజగోపాల్ హాజరై ప్రసంగించారు ఆయన మాట్లాడుతూ ఖమ్మం నుంచి స్టేట్ బార్ కౌన్సిల్ కు ఒక సభ్యుడు ప్రాతినిధ్యం వహించడం సంతోషకరమని న్యాయవాదుల సమస్యల పట్ల వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం పట్ల సంతోషం వ్యక్తపరుస్తూ నూతనంగా ఏర్పడిన బార్ అసోసియేషన్ నూతన బార్ కౌన్సిల్ నెంబర్ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బార్ కౌన్సిల్ సభ్యుడిని పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో షేక్ లాలు జాన్ పాషా పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# గ్రామంలో సర్వే నంబర్ 62 నక్ష బాట భూమిపై అక్రమ కట్టడాలు...

పటాన్ చెరువు, మార్చ్ 30, ప్రభాత సూర్య : సంగారెడ్డి జిల్లా, పటాన్ చెరువు నియోజకవర్గం, పోచారం గ్రామంలో సర్వేనంబర్ 62 పరిధిలోని నక్ష బాట భూమిపై అక్రమ ఆక్రమణలు, కట్టడాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ నాయకులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, పోచారం గ్రామానికి చెందిన ఈ భూములను కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి, కట్టడాలు నిర్మిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా సర్వేనంబర్ 62లో మొత్తం 42 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 6 ఎకరాలు కబ్జాకు గురై అక్రమ కట్టడాలు జరగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా, సంబంధిత భూములపై అధికారుల ద్వారా వెంటనే సర్వే నిర్వహించి సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై తహసీల్దార్ వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి, అక్రమ ఆక్రమణలు, కట్టడాలను తొలగించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పోచారం మాజీ సర్పంచ్ జగన్, బచ్చుగూడెం కాంగ్రెస్ నాయకుడు లగ్దారం భుజంగం రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుధాకర్ గౌడ్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అవినీతి, అక్రమాల్లో హరీష్ రావుకు వాటా

**గూడెం మధుసూదన్ రెడ్డి కోట్ల మైనింగ్ అక్రమాలు చిన్న తప్పా**

**పటాన్ చెరు ప్రాంతంలోని చెట్లు, గుట్టలు రాళ్లకు అడిగినా మహిపాల్ రెడ్డి ఆయన తమ్ముడి అవినీతి, అక్రమాల బాగోతం చెబుతారు**





**పటాన్చెరు, మార్చి 30,ప్రభాత సూర్య :** పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన తమ్ముడు గూడెం మధుసూదన్ రెడ్డి అవినీతి, అక్రమాలు, భూకబ్జాలను మాజీ మంత్రి హరీష్ రావు వెనకేసుకొని రావడం బాధాకరం. అసెంబ్లీలో మైనింగ్ పై చర్చ జరిగిన సందర్భంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తమ్ముడు గూడెం మధుసూదన్ రెడ్డి చేసిన వందల కోట్ల రూపాయల అవినీతిని చిన్న తప్పు అని ప్రస్తావించడం బాధాకరం. హరీష్ రావు నిజాయితీ పరుడైతే గూడెం మధుసూదన్ రెడ్డి మైనింగ్ అవకతవకలపై సిబి సీఐడికి ఎంక్వేయిరి, సీట్ వేయాలని కోరాలి..పటాన్ చెరు ప్రాంతంలోని చెట్లు గుట్టలు రాళ్లకు అరిగిన మహిపాల్ రెడ్డి ఆయన తమ్ముడి అవినీతి, అక్రమాల బాగోతం చెబుతారు.హరీష్ రావు మంత్రిగా ఉన్నప్పుడే లక్డారంలో అక్రమ మైనింగ్ జరిగింది, అప్పటి మైనింగ్ అధికారులు క్లోజర్ లెటర్ ఇవ్వడం నిజం కాదా ? 380కోట్ల అక్రమ మైనింగ్ సంపాదన చిన్న విషయమా..మహిపాల్ రెడ్డి కబ్జాలు, అక్రమ మైనింగ్ లో హరీష్ రావుకు భాగస్వామ్యం, వాటా ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయి. వందల.కోట్ల రూపాయల స్కాం జరిగితే ఏం చేశారు. ఇంద్రేశం 450 సర్వేనంబర్ లో 1.12ఎకరాల భూమి, పోచారం సర్వే నంబర్ 62లో వంద ఇళ్లు, భూ కబ్జాలతో వందల, వేల కోట్ల రూపాయల అక్రమార్జనకు పాల్పడిన ఎమ్మెల్యే, అనుచరులపై చర్యలేవి. పాటి గ్రామంలోని ఆనంద్ నగర్ లో ఎమ్మెల్యే మేనల్లుడు జంగారెడ్డి కబ్జాచేసి ప్లాట్ల ఓనర్లపై దౌర్జన్యం చేస్తే హైడ్రా కాపాడింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన అక్రమాలకు వాళ్లు ఇళ్లలో కన్నా జైళ్లలోనే ఎక్కువ రోజులు ఉండాలి. కల్వకుంట్ల కవిత 5 నెలలు జైలులో ఉంటే బాధపడని హరీశ్ రావుకు గూడెం మధుసూదన్ రెడ్డి నెల రోజుల జైలుకే బాధపడడం సిగ్గుచేటు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఆయన తమ్ముడు మధుసూదన్ రెడ్డికి సంబంధించిన లక్ష గజాల డాక్యుమెంట్లు, కిలోల కొద్ది బంగారం, వేల కోట్ల ఆస్థుల పత్రాలను ఈడి అటాచ్ చేయడం దేశంలోనే మొదటి సారి. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అవినీతి, అక్రమాలు, భుజభాలపై పోరాడుతాం.

# జ్ఞానం శక్తి అయితే, లైబ్రేరియన్లు ఎందుకు నిర్లక్ష్యం చేయబడ్డారు?

గ్రంథాలయాలు జ్ఞానానికి వెన్నెముక. అవి చరిత్రను సంరక్షిస్తాయి, సమాచారానికి ప్రాప్యతను కల్పిస్తాయి మరియు నేర్చుకోవడానికి, అభివృద్ధి చెందడానికి, ఆవిష్కరణలు చేయడానికి ప్రజలకు సాధనాలను అందిస్తాయి. కానీ ఈ సంస్థల గుండె వద్ద ఉన్న నిపుణులు, గ్రంథపాలకులు (లైబ్రేరియన్లు), సమాచార సంపన్న సమాజాలను రూపొందించడంలో వారు పోషించే కీలక పాత్ర ఉన్నప్పటికీ, తరచుగా నిర్లక్ష్యం చేయబడుతున్నారు, తక్కువ అంచనా వేయబడుతున్నారు. "జ్ఞానమే సర్వస్వం" అని చెప్పుకునే మన సమాజం, ఆ జ్ఞానాన్ని అందించే గ్రంథపాలకులను మాత్రం ఎందుకు మరచిపోతుంది?

**లైబ్రేరియన్ల నిశ్శబ్ద ప్రభావం: కనిపించని యోధులు**

గ్రంథపాలకులు పుస్తకాలను నిర్వహించడం లేదా రికార్డులను భద్రపరచడం మాత్రమే చేయరు. వారు విద్యార్థులను పరిశోధనలో మార్గనిర్దేశం చేస్తారు. సంక్లిష్ట సమాచార వ్యవస్థలను నావిగేట్ చేయడంలో కమ్యూనిటీలకు సహాయపడతారు, అక్షరాస్యత మరియు విమర్శనాత్మక ఆలోచనను పెంపొందిస్తారు. నేటి డిజిటల్ యుగంలో వారి పాత్ర మరింత కీలకంగా మారింది. "లైబ్రేరియన్లు విద్యా భాగస్వాములు"లి అని చీజజు౼ౚ జర్నల్‌లో ప్రచురితమైన ఒక వ్యాసం వివరిస్తుంది. వారు సమాచార మరియు డిజిటల్ అక్షరాస్యతను బోధిస్తారు, విచారణ-ఆధారిత అభ్యాసాన్ని ప్రోత్సహిస్తారు, బోధన మరియు అభ్యాసం కోసం సాంకేతికతను ఉపయోగించడంలో సహాయపడతారు, చదివే అలవాటును మరియు జీవితకాల అభ్యాసాన్ని పెంపొందిస్తారు. పాఠ్యాంశాల అభివృద్ధిలో వారు కళాశాల నిర్వాహకులు మరియు అధ్యాపకులతో సహకరిస్తారు. ప్రతి విజయవంతమైన విద్యార్థి, పరిశోధకుడు లేదా ప్రొఫెషనల్ తమ సాధనలో కొంత భాగాన్ని గ్రంథపాలకుల మార్గదర్శకత్వానికి రుణపడి ఉంటారు. కానీ వారి సహకారాలు తరచుగా కనిపించవు. "జ్ఞానాన్ని పొందడం ఒక కళ, దానిని అందించడం మరో కళ"లి – ఈ రెండో కళను ప్రదర్శించేవారే గ్రంథపాలకులు, కానీ వారి కళకు సరైన గుర్తింపు దొరకడం లేదు.



**"జ్ఞానానికి విలువ లేని సమాజంలో, జ్ఞాన సంరక్షకులకు విలువ ఉండదు"లి అనే నానుడి ఇక్కడ నిజమవుతుంది.**

లైబ్రేరియన్లు పుస్తకాలు మరియు అభ్యాసం పట్ల ప్రేమతో పనిచేస్తారని ఒక సాధారణ కథనం ఉంది. అభిరుచి ప్రశంసనీయమే అయినప్పటికీ, అధ్యాపకులతో సమానంగా జీతం ఉన్నప్పటికీ అధికారిక హోదా మాత్రం కరువైంది. ఇప్పటికీ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో గ్రంథ పాలకులను లైబ్రేరియన్లు గానే పరిగణిస్తున్నారు. కానీ, అధ్యాపకులతో సమానంగా అర్హత ఉన్నప్పటికీ అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా ఇప్పటికీ గ్రంథ పాలకులకు అధికారిక హోదా ఉన్నత విద్యాశాఖ ఇంతవరకు ఇవ్వలేదు. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే ఇంకా కూడా కొంతమంది ప్రిన్సిపాల్సు గ్రంథ పాలకులను నాన్ టీచింగ్ సిబ్బందితో సమానంగా చూస్తున్నారు. దేశంలోని అన్ని ఇతర రాష్ట్రాలలో గ్రంథపాలకులను టీచింగ్ సిబ్బంది అనే కాకుండా, అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా అధికారిక హోదా ఉంది.

**ఆధునిక లైబ్రేరియన్లు: AI యుగంలో కొత్త సవాళ్లు**

"సాంకేతికత మారవచ్చు, కానీ మానవ మార్గదర్శకత్వం యొక్క అవసరం ఎప్పటికీ మారదు"లి – ఈ మాటను ౘా× యుగంలో లైబ్రేరియన్లు నిరూపిస్తున్నారు. వారు ఇప్పుడు డిజిటల్ రిసోర్స్‌ల నిర్వాహకులు, డేటా అనలిస్టులు, ఇన్ఫర్మేషన్ ఆర్కిటెక్ట్‌లుగా మారుతున్నారు.

వ్యక్తిత్వ వికాసం, ఉన్నత విద్యా సంస్థల బలోపేతం, ఉన్నత విద్య అంతర్జాతీయీకరణ, విద్యార్థులకు నిర్దిష్ట నైపుణ్యాలు మరియు విలువలు, పరిశోధకులు మరియు ఉపాధ్యాయులకు ప్రేరణ, ఉన్నత విద్యలో సమానత్వం మరియు సమగ్రత వంటి 21వ శతాబ్దపు సవాళ్లను లైబ్రరీలు సమర్థవంతంగా ఎదుర్కోగలవు .

**చర్య లేకుండా గౌరవం: ఖాళీ ప్రశంసల విషాదం**

లైబ్రేరియన్లను ప్రత్యేక కార్యక్రమాల సమయంలో గుర్తించవచ్చు, ప్రసంగాలలో ప్రస్తావించవచ్చు, మీడియాలో ప్రశంసించవచ్చు. కానీ ఈ సంజ్ఞలు వారి పని పరిస్థితులను లేదా వృత్తిపరమైన స్థితిని మెరుగుపరచడంలో పెద్దగా సహాయపడవు. ఆచరణాత్మక మద్దతు లేకుండా గుర్తింపు, శిక్షణ అవకాశాలు, కెరీర్ వృద్ధి – ఖాళీగా ఉంటుంది మరియు వారి నిజమైన విలువను ప్రతిబింబించడంలో విఫలమవుతుంది.

**ముందుకు సాగే దారి: పరిష్కార మార్గాలు**

లైబ్రేరియన్ల సమస్యలకు పరిష్కారాలు అనేకం ఉన్నాయి, కానీ వాటిని అమలు చేయడానికి రాజకీయ సంకల్పం అవసరం. జ్ఞానం నిజంగా శక్తి అయితే, లైబ్రేరియన్లు అదృశ్యంగా ఉండకూడదు. వారిని గౌరవించాలి, సాధికారత కల్పించాలి, అభ్యాసం మరియు మేధో వృద్ధికి రూపశిల్పులుగా జరుపుకోవాలి. "ఒక సమాజం యొక్క నాగరికతను దాని లైబ్రరీలు మరియు లైబ్రేరియన్ల పట్ల చూపించే గౌరవంతో కొలవవచ్చు"లి – ఈ మాటను మనం ఎప్పటికీ మరచిపోకూడదు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేసే గ్రంథపాలకులకు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా అధికార హోదా ఇవ్వాలని కోరుతున్నారు. లైబ్రేరియన్ల పట్ల మన నిర్లక్ష్యం, మన స్వంత భవిష్యత్తు పట్ల మనం చూపించే నిర్లక్ష్యం. ఎందుకంటే వారు లేని సమాజం, గతం లేని వ్యక్తి లాంటిది – దారి తెలియని అంధకారంలో సంచరించేవాడు. ఆ అంధకారం నుండి బయటపడాలంటే, జ్ఞాన సంరక్షకులకు న్యాయం చేయాల్సిందే.

లిడాక్టర్ సుంకరి రాజారామ్
సెల్:77999102220లి

# ఆత్మీయుల సమక్షంలో అంజిబాబు జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ఆచార్యులు, అధ్యాపకులు,మిత్రులు



**కూకట్ పల్లి, మార్చి 30 (ప్రభాక సూర్య) :** సీనియర్ జర్నలిస్టు అంజిబాబు నాగుల జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు వర్సిటీలో జర్నలిజంలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న ఆయనకు మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా మిత్రులు, ఆత్మీయులు అంజిబాబుతో కేకు కట్ చేయించి వేడుక జరిపారు. నిండునూరేళ్లు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని కోరుకుంటూ అభినందించారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, జానపద విభాగం డీన్ విజయ్ పాల్, జర్నలిజం అధ్యాపకులు డా. షేక్ హసీనా, షేక్ షమీర్, గోపాల్ ఇతర పెద్దలను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు అందుకున్నారు.

**శుభాకాంక్షల వెల్లువ**

అందరితోనూ ఆత్మీయంగా, కలివిడిగా ఉండే అంజిబాబుకు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువలా వచ్చాయి. "స్నేహశీలి, అనుబంధం ఆత్మీయతలు కలగలసిన స్వచ్ఛమైన ప్రేమ ఆప్యాయతలు పంచే నిత్యసంతోషి సోదరుడు అంజిబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఆ దేవుని ఆశీస్సులు నిత్యం నీపై ఉండాలని,నీ చదువులో, వృత్తిలో, పని పాటల్లో విజయాలను ఆస్వాదిస్తూ అనేక పుట్టినరోజులు సుఖసంతోషాలతో జరుపుకోవాలని, మీ కుటుంబం ఫలించి విస్తరించాలని, దేవుని కృప నిండుగా మీకు ఉండాలని ఆశిస్తున్నా.." అంటూ న్యాయవాది, జర్నలిస్టు మిత్రుడు కొండూరి కోటిబాబు, "హ్యాపీ బర్త్డే అంజిబాబు ఎంసిజె అన్నయ్య" అంటూ లవన్‌కుమార్, "మెనీ మోర్ హ్యాపీ రిటర్న్స్ అఫ్ ది డే అంజిబాబు అంటూ జర్నలిజం మిత్రురాలు వై.నదియా,"మంచోడు, మృధు స్వభావి, సెల్ఫీ స్టార్ అంజిబాబు బ్రదర్ కు హ్యాపీ పుట్టినరోజు శుభాకాంక్షలు" అంటూ తెలుగుప్రభ డిప్యూటీ చీఫ్ రిపోర్టర్ ప్రశాంత్, అలాగే.. స్నేహశీలి.. స్వచ్ఛమైన మనసు.. మనిషి అయిన అంజిబాబుకు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు అంటూ ఇతర మిత్రులు, ఈనాడు,ఆంధ్రజ్యోతి, నమస్తే తెలంగాణకు చెందిన కొందరు జర్నలిస్టు మిత్రులు అంజిబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మిత్రుడు, వివేకానంద్ నగర్‌లోని ఏరువాక టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు అనిల్ అంజిబాబుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**మీ ప్రేమాభిమానాలకు హృదయపూర్వక ధన్యవాదాలు**

నా పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు. నాపై మీరు చూపే ప్రేమాభిమానాలకు సదా కృతజ్ఞుడిని, మీ ఆశీస్సులు, దీవెనలు, నాపై ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను.. అంటూ జర్నలిస్టు అంజిబాబు నాగుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రైవేట్ బస్సుల తనిఖీలు ముమ్మరం

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి,మార్చి30:ఏపీలో రోడ్డు ప్రమాదాల నివారణెళి ధ్యేయంగా రవాణ శాఖ తనిఖీలను ముమ్మరం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా.. ఓవర్ లోడ్‌తో నడుపుతున్న ప్రైవేట్ బస్సులపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టోల్ ప్లాజాలు, సరిహద్దు చెక్ పోస్టుల వద్ద రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 976 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న, నిబంధనలు ఉల్లంఘించిన 193 బస్సులపై కేసులు నమోదు చేసి, భారీగా జరిమానాలు విధించినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 ప్రధాన పాయింట్లలో ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రయాణికుల భద్రత విషయంలో ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కొంతమంది బస్సు యజమానులు ఇష్టానుసారంగా వాణిజ్య సరుకులను తరలిస్తూ.. అధిక లోడ్‌తో బస్సులను నడుపుతున్నారని చెప్పారు. భద్రతా నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ విధిగా నిబంధనలను పాటించాలని చెప్పారు. ప్రయాణికుల క్షేమమే తమ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని మంత్రి పేర్కొన్నారు.



## పెద్దబాయి నూతన కార్యదర్శి శరణ్యకు ఘనస్వాగతం-శాలువాలతో సన్మానం...

**ఆలేరు, మార్చి 30 (ప్రభాత సూర్య):** మోటకొండూరు మండలంలోని పెద్దబాయి గ్రామ పంచాయతీ నూతన గ్రామ పంచాయతీ కార్యదర్శిగా దూసరి శరణ్య బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గ్రామ సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాపిడి ఉపేందర్, ఉప సర్పంచ్ అంజిరెడ్డి, వార్డు సభ్యులు జల్తార్ రాజు కలిసి శరణ్యకు శాలువాలు కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి ఆమె బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల అమలులో కార్యదర్శి సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. నూతన కార్యదర్శి దూసరి శరణ్య మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని, ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వాకిటి మల్లారెడ్డి, జల్తార్ రాజు, బండ రజిత, వేల్పుల నాగరాణి, నవ్య, సతీష్, మాటూరు గ్రామ సెక్రెటరీ సాయికుమార్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)జ

డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఒక్కసారి తీవ్ర దాడులు మొదలుపెడితే, ఖర్గ్ ద్వీపాన్ని చాలా తేలికగా స్వాధీనం చేసుకుంటామని అన్నారు. 'ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడం అమెరికాకు పెద్ద విషయం కాదు. మా ఎదుట చాలా ఆప్షన్లు ఉన్నాయి. ఆ ద్వీపాన్ని మేం స్వాధీనం చేసుకోవచ్చు.. చేసుకోకపోవచ్చు. కొన్నాళ్లు మా ఆధీనంలో ఉంచుకోవచ్చు. ఇరాన్ వద్ద ఆత్మరక్షణ కోసం ఇంకేమీ మిగలలేదని అనుకోవడం లేదు. కానీ, ఒక్కసారి మేం దాడి మొదలుపెడితే.. ఖర్గ్ ద్వీపాన్ని చాలా సులభంగా స్వాధీనం చేసుకుంటాం. ఇరాన్‌పై భూతల దాడులు చిట్టచివరి ఆప్షన్ మాత్రమే' అని ట్రంప్ పేర్కొన్నారు అంతేకాదు.. ఇరాన్ హార్మూజ్‌లో టోలు వసూలుచేస్తున్నట్లు వచ్చిన వార్తల పైనా ట్రంప్ స్పందించారు. అదే నిజమైతే అమెరికా దానిని రెండు నిమిషాల్లో మూసేయిస్తాయని భరోసా ఇచ్చారు. సౌదీ, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్ దేశాలు ఇరాన్‌పై తిరగబడుతున్నాయన్నారు. ఇక అమెరికా యుద్ధనౌక యూఎస్ఎస్ ట్రిపోలి దాదాపు 3,500 మంది మెరైన్లతో పశ్చిమాసియాకు చేరుకొంది. ఇది ఈనెల 27న తమ సెంట్రల్ కమాండ్ పరిధిలోకి వచ్చినట్లు అధికారులు ధ్రువీకరించారు. యూఎస్ఎస్ ట్రిపోలిపై ఎఫ్-31లు సహా పలు యుద్ధ విమానాలను మోహరించవచ్చు. యూఎస్ఎస్ బాక్సర్‌తోపాటు శాన్‌డిగో నుంచి వచ్చిన ఇతర నౌకాదళ యూనిట్లు, అదనపు బలగాలూ పశ్చిమాసియాకు చేరుకున్నాయి.

## పెద్దబాయి నూతన కార్యదర్శి శరణ్యకు ఘనస్వాగతం-శాలువాలతో సన్మానం...

**ఆలేరు, మార్చి 30 (ప్రభాత సూర్య):** మోటకొండూరు మండలంలోని పెద్దబాయి గ్రామ పంచాయతీ నూతన గ్రామ పంచాయతీ కార్యదర్శిగా దూసరి శరణ్య బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గ్రామ సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాపిడి ఉపేందర్, ఉప సర్పంచ్ అంజిరెడ్డి, వార్డు సభ్యులు జల్తార్ రాజు కలిసి శరణ్యకు శాలువాలు కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి ఆమె బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల అమలులో కార్యదర్శి సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. నూతన కార్యదర్శి దూసరి శరణ్య మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని, ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వాకిటి మల్లారెడ్డి, జల్తార్ రాజు, బండ రజిత, వేల్పుల నాగరాణి, నవ్య, సతీష్, మాటూరు గ్రామ సెక్రెటరీ సాయికుమార్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

**ఆటో బోల్తా: తల్లీ కుమారుడు మృతి**

కామారెడ్డి, : కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల శివారులో ఘోర ప్రమాదం జరిగింది. ఆటో బోల్తాపడిన ఘటనలో తల్లీకుమారుడు మృతి చెందగా.. 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కామారెడ్డి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఓ వేడుకకు వెళ్తుండగా ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో గ్రామంలో విషాదం అలముకుంది.

## ములుగు జిల్లాలో ఈదురుగాలుల వర్షం

### చెట్టుకూలి రోడ్డుపై పడడంతో ట్రాఫిక్ జామ్

ములుగు,: జిల్లాలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పడింది. ఏటూరునాగారం -తాడ్వాయి మధ్య ఉరుములు, మెరుపులతో భారీ వర్షం పడింది. భారీ ఈదురుగాలులతో రహదారులపై చెట్లు పడిపోయాయి. దీంతో కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందిపడ్డారు. జేసీపీ సాయంతో చెట్లను తొలగించి పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేసారు. మరో వైపు రాష్ట్రంలోని పలు జిల్లాలకు వర్ష సూచన చేసింది వాతావరణ శాఖ. హైదరాబాద్ తో పాటు జగిత్యాల,కామారెడ్డి, ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, మేడ్చల్, ములుగు,నాగర్ కర్నూలు, నల్గొండ,రంగారెడ్డి, సంగారెడ్డి,సిద్దిపేట,వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు,మెరుపులతో తేలికపాటి వర్షానికి చాన్స ఉంది. హైదరాబాద్ లో మార్చి 30న రాత్రి భారీ వర్షం పడే అవకాశం ఉందని తెలిపింది. ఉరుములు ,మెరుపులతో కూడిన వర్షం పడుతుందని చెప్పింది. టోలీ చౌకీ, నాంపల్లి,మలక్ పేట, ఆసిఫ్ నగర్, కార్వాన్, గోషామహల్,మెహదీపట్నం, చార్మినార్, అత్తాపూర్ ,మసాబ్ ట్యాంక్,కూకట్ పల్లికి అలర్ట్ జారీ చేసింది. ఖైరతాబాద్,అబిడ్స్ ,సికింద్రాబాద్,ఉప్పల్, ఎల్బీనగర్, చార్మినార్ ,కంటోన్మెంట్ ,కాప్రా,మల్కాజ్ గిరిలో తేలికపాటి మోస్తారు వర్షం పడే అవకాశం ఉందని హెచ్చరించింది.



# ఫుడ్ బిజినెస్‌లోకి అడుగుపెట్టిన శ్రీముఖి..

## హైదరాబాద్‌లో కొత్త రెస్టారెంట్ ప్రారంభం

టాలీవుడ్ ప్రముఖ యాంకర్, నటి శ్రీముఖి ఫుడ్ బిజినెస్‌లోకి అడుగుపెట్టింది. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఉన్న క్యాపిటల్ పార్క్‌లో తన స్నేహితులు శ్రావణ్, ఆనంద్, రవిలతో కలిసి 'ఫుర్సత్'(ఖీబతీయ్ =వర్ఝబత్ఝత్) అనే రెస్టారెంట్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా శ్రీముఖి మాట్లాడుతూ.. తనకు భోజనం అంటే చాలా ఇష్టమని, ముఖ్యంగా బిర్యానీ, చికెన్ కర్రీలతో పాటు వెజిటేరియన్ వంటకాలను కూడా ఆస్వాదిస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వచ్చి ప్రశాంతంగా గడిపేలా, ఒక మంచి అనుభూతిని అందించేలా ఫుర్సత్‌ను తీర్చిదిద్దినట్లు ఆమె వివరించారు. ఈ రెస్టారెంట్‌లో సుమారు 300 మంది కూర్చునే సదుపాయంతో పాటు ప్రత్యేకమైన బ్యాంక్వెట్ హాల్స్ కూడా ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. నల్లి గోష్ట్ బిర్యానీ వంటి ప్రత్యేక వంటకాలు ఇక్కడ ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని, సరసమైన ధరలకే నాణ్యమైన ఆహారాన్ని అందించడమే తమ లక్ష్యమని శ్రీముఖి పేర్కొన్నారు. భాగస్వాములు శ్రావణ్, ఆనంద్, రవి మాట్లాడుతూ.. రుచి, సేవలలో ఎక్కడా రాజీ పడకుండా సంప్రదాయ, ఆధునిక వంటకాల కలయికతో మెనూని రూపొందించామని చెప్పారు. కార్పొరేట్ సమావేశాలకు, కుటుంబ వేడుకలకు ఫుర్సత్ ఒక ఉత్తమ గమ్యస్థానంగా మారుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. వినూత్నమైన డైనింగ్ కాన్సెప్ట్‌తో ప్రారంభమైన ఈ రెస్టారెంట్, శ్రీముఖి భాగస్వామ్యంతో హైదరాబాద్ ఆహార ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది.



# ముందు అనుకున్నారు.. ఫైనల్‌గా ఫిక్స్ చేశారా?

రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న సినిమా 'పెద్ది'.. మరో నెల రోజుల్లో థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే షూటింగ్ నడుస్తుండటంతో వాయిదా పడే అవకాశాలు ఉన్నాయని రూమర్స్ వస్తున్నాయి. మరోవైపు చరణ్ పుట్టినరోజున ఓవర్సీస్ బుకింగ్స్ ఓపెన్ అవుతాయని అధికారికంగా ప్రకటించడంతో వాయిదా లాంటిది లేదని పరోక్షంగా క్లారిటీ ఇచ్చినట్లయింది. అయితే ఈ మూవీలోని ఐటమ్ సాంగ్ ఎవరు చేస్తారా అనే ప్రశ్న కూడా ఇంకా అలానే మిగిలిపోయింది. ఫైనల్‌గా దానికి సమాధానం దొరికేసినట్లు కనిపిస్తోంది. గతంలో 'పెద్ది' ఐటమ్ కోసం పూజా హెగ్డే, ఆయేషా ఖాన్, మృణాల్ ఠాకుర్.. ఇలా చాలా పేర్లు వినిపించాయి. కానీ పాట షూటింగ్ ఇంకా బ్యాలెన్స్ ఉండేసరికి ఎవరిని తీసుకున్నారనే విషయం బయటకు రాలేదు. చివరకు ఇప్పుడు ముందు అనుకున్న వాళ్లలో మృణాల్ ఠాకుర్‌ని ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. వచ్చే నెలలో ఈమె హీరోయిన్‌గా చేసిన 'డకాయిట్' రిలీజ్ కానుంది. దీని ప్రమోషన్స్‌లో పాల్గొనేందుకు ప్లస్ 'పెద్ది' సాంగ్ చేసేందుకుగానూ రాబోయే కొన్నిరోజులు ఈమె హైదరాబాద్‌లోనే ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ ఐటమ్ పాటలో చరణ్-మృణాల్‌తో పాటు జాన్వీ కపూర్ కూడా కాసేపు కనిపిస్తుందని అంటున్నారు. బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ విలేజ్ డ్రామాగా తెరకెక్కించారు. కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్, జగపతిబాబు తదితరులు కీలక పాత్రలు చేశారు. ఏఆర్ రెహమాన్ సంగీతమందించాడు. ఇప్పటికే రెండు పాటలు రిలీజ్ కాగా రెండూ సూపర్ హిట్ అయ్యాయి.



# ధనుష్‌కి జోడీగా రుక్మిణి..

తక్కువ టైంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్. సొంత భాషలో హిట్స్ ఉన్నప్పటికీ తెలుగు, తమిళంలో చేసిన చిత్రాలన్నీ డిజాస్టర్స్ అయ్యాయి. ప్రస్తుతం ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీలో హీరోయిన్‌గా చేస్తోంది. అయితే తమిళంలో చేసిన మూవీస్ ఫ్లాప్ అయినప్పటికీ.. ఇప్పుడు రుక్మిణి మరో అవకాశం దక్కించుకున్నట్లు తెలుస్తోంది. వరుస సినిమాలతో అలరిస్తున్న తమిళ హీరో ధనుష్.. ప్రస్తుతం విఘ్నేశ్ రాజా దర్శకత్వంలో 'కర' మూవీ చేశాడు. మమిత బైజు హీరోయిన్. వచ్చే నెల 30న థియేటర్లలోకి రానుంది. మరోవైపు 'అమరన్' తీసిన రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలోనూ ధనుష్ ఓ సినిమా చేస్తున్నాడు. డీ55 పేరుతో రూపొందుతున్న ఈ చిత్రంలో సాయిపల్లవి, శ్రీలీల హీరోయిన్స్. సాయి అభయంకర్ సంగీతాన్ని అందిస్తున్నాడు. దీని తర్వాత ధనుష్ మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 'లబ్బర్ పందు' ఫేమ్ తమిళసన్ పచ్చముత్తు దర్శకత్వం వహించనున్నట్లు టాక్. ఇందులోనే దక్షిణాది క్రేజీ హీరోయిన్ రుక్మిణి వసంత్.. ధనుష్ సరసన నటించనుందట. ఇదే నిజమైతే వీళ్లిద్దరి కాంబోలో రూపొందే తొలి చిత్రం ఇదే అవుతుంది. ఈ ?ప్రాజెక్టుకి అనిరుధ్ సంగీంతమందించనున్నాడట. ఇందులో ప్రతినాయకుడిగా విజయ్ కుమార్ నటిస్తారని సమాచారం. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశం ఉంది.

# విజయ్ సేతుపతికి జోడీగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్!

చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు నటుడు విజయ్ సేతుపతి. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఎడాపెడా చిత్రాలు చేస్తున్నాడు. తెలుగులో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఓ మూవీ చేస్తున్నాడు. ప్రస్తుతం వెట్రిమారన్ డైరెక్షన్‌లో శింబు హీరోగా నటిస్తున్న అరసన్ చిత్రంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాడు. అలాగే మరికొన్ని సినిమాల్లోనూ యాక్ట్ చేస్తున్న ఈయన తాజాగా మరో కొత్త చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. బాలీవుడ్ బ్యూటీ విడాముయుర్చి ఫేమ్ మగిళ్ తిరుమేణి దర్శకత్వంలో సినిమా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ప్రతినాయకుడిగా నటించనున్నట్లు భోగట్టా! ఇకపోతే ఇందులో విజయ్ సేతుపతికి జంటగా బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్‌ను నటింపజేసే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ ఆఫర్‌కుగానీ ఆమె ఒప్పుకుంటే కోలీవుడ్‌లో మరో క్రేజీ కాంబో షురూ అయినట్లే! మరి ఇదెంతవరకు నిజమన్నది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చేవరకు ఆగాల్సిందే!



# 'స్పిరిట్' భామని రంగంలోకి దించుతున్న నాని?

టాలీవుడ్‌లో మినిమం గ్యారంటీ హీరోగా పేరు తెచ్చుకున్న నాని.. ప్రస్తుతం 'ప్యారడైజ్'తో బిజీగా ఉన్నాడు. మరోవైపు 'ఓజీ' సుజీత్ దర్శకత్వంలో త్వరలో ఓ మూవీని ప్రారంభించబోతున్నాడు. ఇవి కాకుండా మరికొన్ని లైన్‌లో ఉన్నాయి. ఇలా కెరీర్ పరంగా మంచి ఫామ్‌లో ఉన్న నాని.. ఇప్పుడు ఓ బోల్ బ్యూటీతో స్క్రీన్ షేర్ చేసుకునేందుకు సిద్ధమయ్యాడట. పలు హిందీ చిత్రాల్లో నటించిన తృప్తి దిమ్రికి.. సందీప్ రెడ్డి వంగా తీసిన 'యానిమల్' మూవీ ఓవర్‌నైట్ స్టార్‌డమ్ తెచ్చిపెట్టింది. బాలీవుడ్‌లో వరస అవకాశాలు అందుకుంటూ బిజీ అయిపోయింది. ప్రస్తుతం తనకు లైఫ్ ఇచ్చిన సందీప్ వంగా తీస్తున్న 'స్పిరిట్'లో ప్రభాస్‌కి జోడీగా చేస్తోంది. మరి మెయిన్ లీడ్ లేదా సెకండ్ హీరోయిన్ అనేది తెలియాల్సి ఉంది. ఇదలా ఉండగానే ఇప్పుడు నాని చేయబోయే ఓ మూవీ కోసం తృప్తిని హీరోయిన్‌గా అనుకుంటున్నారట. ఒకవేళ ఇదే నిజమైతే తృప్తి.. టాలీవుడ్ ఎంట్రీ చిత్రం ఇదే కావొచ్చు. గత కొన్ని సినిమాలతో పాన్ ఇండియా మార్కెట్‌పై దృష్టి పెట్టిన నాని.. అందుకు తగ్గట్లే బాలీవుడ్‌లో మెల్లమెల్లగా గుర్తింపు తెచ్చుకునే పనిలో ఉన్నాడు. ప్రస్తుతం చేస్తున్న 'ప్యారడైజ్'లోనూ ఓ కీలక పాత్ర కోసం రాఘవ్ జ్యూయెల్ అనే నటుడితో కలిసి పనిచేస్తున్నాడు. ఇప్పుడు తృప్తి పేరు వినిపిస్తుంది. చూడాలి మరి ఇందులో ఎంత నిజముందో?



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.